విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 148 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | నవంబర్ 2024 | వెల : రూ 10/-



## రుణ మాఫీ, రైతు భరోసా బోగస్

- మహారాష్ట్ర ఎన్నికల్లో సీఎం రేవంత్ అబద్ధాల ప్రచారం
- మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్

రైతుబంధు బోగస్, రుణమాఫీ బోగస్, వరికి బోనస్ బోగస్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు రేవంత్‌రెడ్డి

-మిగతా 2 లో



# సాగు నీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తాం

- ప్రతి గ్రామానికీ బీటీ రోడ్ల నిర్మాణం
- పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి
- 110 కోట్లతో నిర్మించనున్న కారిడార్ రోడ్డు,
- ఘాట్‌రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
- మహబూబ్‌నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి

మహబూబ్‌నగర్

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం కురుమూర్తి బ్రహ్మోత్సవాలకు సీఎం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. -మిగతా 2 లో

## గ్రూప్-3 పరీక్షలకు హాల్ టికెట్లు విడుదల

ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్ష నిర్వహించనున్నారు

హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-3 పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను టీజీపీఎస్సీ ఆదివారం విడుదల చేసింది. ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నెల 17న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1 పరీక్ష జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 -మిగతా 2 లో



## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

- క్రోనీ క్యాపిటలిస్టుల నుంచి జార్ఖండ్‌ను రక్షించండి
- ప్రజాస్వామ్యాన్ని కాపాడండి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

హైదరాబాద్

అదానీ, అంబానీ వంటి కొద్దిమంది క్రోనీ క్యాపిటలిస్టుల నుంచి జార్ఖండ్‌కు విముక్తి కల్పించండి ఇండియా కూటమి అభ్యర్థులను తాజా ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఏఐసీసీ సీనియర్ పరిశీలకుడు, స్టార్ క్యాంపెయినర్ తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మల్లు కోరారు. ఆదివారం జార్ఖండ్ రాష్ట్రం రాంఘర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ మీటింగ్‌లో పెద్ద -మిగతా 2 లో



## ఉగ్రవాదులతో ఎదురుకాల్పులు..

అమరుడైన ఆర్మీ.. ముగ్గురు జవాన్లకు గాయాలు

కిశ్త్‌వాడ్ జిల్లాలో ఘటన

శ్రీనగర్

జమ్మూకాశ్మీర్ లోని కిశ్త్‌వాడ్ జిల్లాలో ఉగ్రవాదులకు, భద్రత బలగాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఓ ఆర్మీ అధికారి అమరుడయ్యాడు. -మిగతా 2 లో

# బుల్డోజర్ న్యాయం తగదు

- పౌరుల గొంతుకలను బెదిరింపులతో అణచలేరు
- ప్రజలకు భద్రత కల్పించేది ఆవాసాలే
- వాటి కూల్చివేతలో చట్టప్రకారమే వ్యవహరించాలి
- లేకుంటే ఆస్తి హక్కు మృతప్రాయమే
- యూపీ కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ

బుల్డోజర్ల ద్వారా న్యాయాన్ని అందించడం ఏ నాగరిక న్యాయ వ్యవస్థకూ తెలియని విషయమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. చట్ట ప్రకారం అది ఆమోదయోగ్యం కాదని -మిగతా 2 లో

## బీసీ డిక్లరేషన్‌తో కాంగ్రెస్ వెన్నుపోటు



- ప్రభుత్వంపై నమ్మకం లేదు
- సర్వేపై ప్రజలు నిలదీస్తున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

-హనుమకొండ

బీసీ డిక్లరేషన్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాలకు బలమైన వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) విమర్శించారు. ఆదివారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ చీఫ్ విప్, జిల్లా అధ్యక్షులు దాస్యం వినయభాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన -మిగతా 2 లో

## పార్టీకి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలి

- పొలిటికల్ గవర్నెన్స్‌లో భాగంగా ఎంపికలు
- నామినేటెడ్ పదవులు పొందిన వారితో సిఎం చంద్రబాబు



అమరావతి

పొలిటికల్ గవర్నెన్స్‌ను దృష్టిలో పెట్టుకుని నామినేటెడ్ పదవులకు ఎంపిక చేశామని ఆ పదవులు పొందిన నేతలతో టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అందుకే ఇచ్చిన పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీకి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని

-మిగతా 2 లో

# సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తాం

(మొదటి తరువాయి)

అనంతరం శ్రీ కురుమూర్తి స్థాన దేవస్థానానికి రూ.110 కోట్లతో నిర్మించనున్న కారిడార్ రోడ్డు, ఘాట్‌రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. వారం క్రితం స్థానిక ఎమ్మెల్యేలకు ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. సుమారు 900 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ దేవాలయానికి పేదల తిరుపతిగా పేరుగాంచిందని, ఈ పుణ్యక్షేత్రానికి ఎంతో విశిష్టత ఉందని తెలిపారు. అయినా ఇక్కడ వసతుల కొరత ఉందని, అందుకే దేవాలయ అభివృద్ధితో పాటు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా స్థానిక ఎమ్మెల్యే సూచనలతో నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు.

వలసలకు మారుపేరుగా ఉన్న పాలమూరు జిల్లాలో కిలోమీటర్ల కొద్ది కృష్ణమ్మ ప్రవహిస్తున్నా గత పాలకుల నిర్లక్ష్యం వల్ల, ప్రాజెక్టులు పూర్తి కాకపోవడంతో ఇప్పటికీ ఇక్కడి ప్రజలు వలసలు వెళ్లడం దురదృష్టకరమన్నారు. సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలుగా నెహ్రూ అభివర్ణించారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న నెట్టెంపాడు, పాలమూరు, తదితర అసంపూర్తి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని స్పష్టంచేశారు. మక్తల్, నారాయణపేట ప్రజలు సాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారని, ప్రాజెక్టులు పూర్తిచేసి కృష్ణానీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా సాగునీటిని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కొందరు అభివృద్ధిని అడ్డుకోవడానికి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, వారిని తన జిల్లా ప్రజలు క్షమించరని అన్నారు. ఒకవేళ అడ్డుకుంటే జిల్లా చరిత్ర హీనులుగా మిగిలిపోతారని చెప్పారు. పాలమూరు జిల్లా నుంచి 2 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అమరరాజా కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిపారు. బీటి రోడ్డు లేని గ్రామం, తండా రాష్ట్రంలో ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. విద్యా వైద్యం, ఉపాధిపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహతో ప్రతినెలా సమీక్ష చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర్ రాజ నర్సింహ, ఎమ్మెల్యేలు జి మధుసూదన్ రెడ్డి, డా. వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ సుధాకర్ రెడ్డి, సీతా దయాకర్, మైనార్టీ కార్పొరేషన్ అధిపతి ఒబేదుల కోత్వాల్, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర, జిల్లా ఎస్పీ జానకి, సంస్థానాదేశులు అధ్యక్షులు శ్రీరాం భూపాల్, ఆలయ చైర్మెన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

# బుల్డోజర్ న్యాయం తగదు

(మొదటి తరువాయి)

స్పష్టం చేసింది. ఆస్తులను ధ్వంసం చేస్తామని బెదిరిస్తూ పౌరుల గొంతుకలను అణచివేయలేరని తెలిపింది. ఇలాంటి చర్యలను అనుమతిస్తే 300-ఏ కింద రాజ్యాంగం గుర్తించిన ఆస్తి హక్కు మృతప్రాయం అవుతుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో న్యాయమూర్తులు జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం చెప్పింది. ఈ నెల 6వ తేదీన ఇచ్చిన ఆదేశాలలో దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. 2019లో రహదారి విస్తరణ పేరుతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఓ వ్యక్తి ఇంటిని కూల్చివేసింది. నోటీసు ఇవ్వకుండానే ప్రభుత్వం తన ఇంటిని ధ్వంసం చేసిందని ఆరోపిస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం ఆ వ్యక్తికి నష్టపరిహారంగా ఇరవై ఐదు లక్షల రూపాయలు అందజేయాలని ఆదేశిస్తూ పలు వ్యాఖ్యలు చేసింది. ఆ వ్యాఖ్యలు శనివారం మీడియాకు అందుబాటులోకి వచ్చాయి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ చర్య ఏకపక్షంగా ఉన్నదని, ఇతరుల మనోభావాలను పట్టించుకోకుండా అధికార దర్పంతో ప్రవర్తించారని, ఇలాంటి చర్యలకు చట్టపరంగా అనుమతి లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ చర్యపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఏ అధికారిని లేదా ఏ విభాగాన్ని అయినా ఇలాంటి చట్టవిరుద్ధ ప్రవర్తనకు పాల్పడడానికి అనుమతిస్తే వారు కొందరిని లక్ష్యంగా చేసుకొని ప్రతీకారంతో ఆస్తులను కూల్చివేసే ప్రమాదం ఉన్నదని తెలిపింది. 'పౌరుల ఆస్తులు, ఇళ్లను ధ్వంసం చేస్తామని బెదిరించడం ద్వారా వారి గొంతుకలను అణచివేయలేరు. మానవులకు అంతిమంగా భద్రత కల్పించేది నివాస స్థలమే. ప్రజల ఆస్తులను చట్టవిరుద్ధంగా ఆక్రమించడాన్ని, ఆక్రమణలను చట్టం నిస్సందేహంగా క్షమించదు. చట్టవిరుద్ధమైన ఆక్రమణల విషయంలో మున్సిపల్, పట్టణ ప్రణాళిక చట్టాలలో అనేక నిబంధనలు ఉన్నాయి' అని సుప్రీంకోర్టు తన ఆదేశాలలో వివరించింది. చట్టాలు అమలులో ఉన్నప్పుడు వాటిలో ఉన్న రక్షణ చర్యలను విధిగా గమనించాలని సుప్రీంకోర్టు సూచించింది. పౌరుల ఆస్తులపై చర్య తీసుకోవడానికి ముందు తప్పనిసరిగా పాటించాల్సిన విధానపరమైన మార్గదర్శకాలను నిర్దేశించుకోవాలని సలహా ఇచ్చింది. చట్టవిరుద్ధమైన చర్యలను అనుమతించే లేదా వాటికి పాల్పడే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని చెప్పింది. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై తప్పనిసరిగా క్రిమినల్ చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాల్సిన అవసరం ఉన్నదని, వారు ఏ చర్య తీసుకున్నప్పటికీ అది చట్టబద్ధంగానే ఉండాలని తెలిపింది. రహదారి విస్తరణ ప్రాజెక్టును చేపట్టే ముందు రాష్ట్ర ప్రభుత్వం లేదా దాని విభాగాలు రికార్డులు, మ్యాప్‌ల ద్వారా రోడ్డు వెడల్పును తప్పనిసరిగా నిర్ధారించాలని సూచించింది. రికార్డులు, మ్యాప్‌లను పరిశీలించి ప్రస్తుత రహదారిపై ఏవైనా ఆక్రమణలు ఉన్నాయని భావిస్తే వాటిని నిర్ధారించడానికి సర్వే జరపాలని, ఆ తర్వాత సరిహద్దులను నిర్ణయించాలని తెలిపింది. ఒకవేళ ఆక్రమణలు జరిగాయని గుర్తిస్తే ముందుగా సంబంధిత వ్యక్తులకు లిఖితపూర్వక నోటీసు అందించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దానిపై అభ్యంతరాలు వ్యక్తమైతే సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా పరిష్కరించాలని చెప్పింది. అభ్యంతరాలను తిరస్కరిస్తే తీసుకోబోయే చర్యను సహేతుకంగా నోటీసు ద్వారా తెలియజేయాలని, సంబంధిత వ్యక్తులు వాటిపై స్పందించకపోతే అప్పుడు చట్టప్రకారం ఆక్రమణలు తొలగించవచ్చునని తెలిపింది. విస్తరణ కోసం ప్రస్తుతం ఉన్న రహదారి సరిపోని పక్షంలో చట్టప్రకారం వ్యక్తుల భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టవచ్చునని పేర్కొంది. ఉత్తరప్రదేశ్‌లో అక్రమ కూల్చివేతకు కారకులైన అధికారులు, కాంట్రాక్టర్లపై విచారణ జరపాల్సిందిగా సుప్రీంకోర్టు తన ఉత్తర్వులలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది.

# బీసీ డిక్లరేషన్‌తో కాంగ్రెస్ వెన్నుపోటు

(మొదటి తరువాయి)

మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ డిక్లరేషన్ ఇచ్చి ఏడాది పూర్తయినా ఒక్క అడుగు ముందుకు పడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల ఓట్ల కోసమే కులగణన చేపట్టారని అన్నారు. దళితబంధు కాదు.. అంబేద్కర్ బంధుతో రూ.12 లక్షలు ఇస్తామని చెప్పిన మాటలు నీటిమూటల య్యాయని తెలిపారు. నేడు రైతుబంధు, రైతు భరోసా ఏమైందని, పింఛన్లు రూ.4000 ఇస్తామని చెప్పి ఉన్న పింఛను కూడా సక్రమంగా ఇవ్వడం లేదని ఆరోపించారు. కులగణన పేరుతో ఇంటికి వస్తే ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని తెలిపారు. ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లోకి తీసుకువస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకొచ్చాక మోసం చేసిన రేవంత్‌రెడ్డి.. బీసీ బిడ్డలకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. బీసీ కుల గణన చేయాల్సిందేనని, 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినాకనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకం లేకనే కులగణనకు వెళ్లిన అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. 60 ఏండ్ల పాటు బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని, కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు బీసీ మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయలేని దరిద్రపు చరిత్ర కాంగ్రెస్‌ది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధుసూదనా చారి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, డాక్టర్ టి. రాజయ్య, నన్నపనేని నరేందర్, మాజీ కుడా చైర్మెన్ సుందర్ రాజు యాదవ్, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలి

(మొదటి తరువాయి)

సూచించారు. నామినేటెడ్ పదవుల రెండో జాబితా శనివారం విడుదలైన సంగతి తెలిసిందే. పదవులు పొందిన నేతలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం చంద్రబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. పొలిటికల్ గవర్నెన్స్‌తో మరింత కచ్చితత్వంతో క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఏర్పడుతుందన్నారు. పదవుల ఎంపికపై సుదీర్ఘమైన, పటిష్టమైన కసరత్తు చేశామన్నారు. ఎంతోమంది ఆశావాహులు ఉన్నా కష్టపడ్డ వారికి న్యాయం చేయాలనే అంశం ప్రాతిపదికగా ఎంపిక చేశామని వివరించారు. పార్టీ కోసం చేసిన పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా ఈ ఎంపికలు జరిగాయని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో సరైన వ్యక్తికి సరైన చోట టిక్కెట్ అనే విషయంలో అనుసరించిన విధానం మంచి ఫలితాన్ని ఇచ్చిందని తెలిపారు. పదవుల విషయంలో కూడా అదే సూత్రాన్ని అవలంభించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ దాష్టీకాలను ఎదుర్కొని ఐదేళ్లు ధైర్యంగా నిలబడిన వారికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చామని వెల్లడించారు. కేసులు, దాడులు, వేధింపులకు గురైన వారిని గుర్తుపెట్టుకుని గౌరవించామన్నారు. ఎన్ని సవాళ్లు వచ్చినా నిలబడి పోరాటం చేసిన వారికి, మహిళలు, యువతకు అవకాశాలు కల్పించామని వివరించారు. బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చే ఏకైక పార్టీగా టిడిపి నిలుస్తుందని తెలిపారు. చాలా మంది బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులు, గ్రామ, వార్డు అధ్యక్షులకు రాష్ట్ర స్థాయి పదవులు ఇచ్చామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లోనూ మరిన్ని పదవులు ఇస్తామని వెల్లడించారు. ఐదేళ్లుగా పార్టీ కార్యక్రమాల నిర్వహణలో, మెంబర్‌షిప్ కార్యక్రమంలో, పార్టీ నిర్దేశించిన ఇతర లక్ష్యాలను చేరుకున్న వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చామన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే మారుమూల గ్రామంలో ఉన్న వారికీ పదవి లభిస్తుందనేది ఈ పోస్టుల ద్వారా మరోసారి అందరికీ అర్థమైందన్నారు. ఇంకా చాలా మంది పార్టీ కోసం శ్రమించారని, పనిచేసిన వారికి న్యాయం చేసే క్రమంలో జరిగిన తొలి ఎంపికల్లో అవకాశం పొందారని నాయకులనుద్దేశించి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇతరులకు కూడా తగిన విధంగా అవకాశాలు కల్పించి, గౌరవిస్తామని వివరించారు. ఇంకా చాలా మందికి కార్పొరేషన్ల డైరెక్టర్లుగా, ఇతర పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు. పదవులు వచ్చిన నాయకులు, యువత రెండేళ్ల పదవీ కాలాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. సింపుల్ గవర్నమెంట్, ఎఫెక్టివ్ గవర్నెన్స్ అనే తమ నినాదాన్ని గుర్తుపెట్టుకుని ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. పదవులు వచ్చిన వారు ప్రజలతో మరింత సౌమ్యంగా, గౌరవంగా ఉండాలని, అహంకారం, హడావుడి కనిపించకూడదని సూచించారు.

# రుణ మాఫీ, రైతు భరోసా బోగస్

(మొదటి తరువాయి)

ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం మహారాష్ట్రకు వెళ్లి అన్ని అబద్ధాలే ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.రుణమాఫీపై మాట తప్పామని మహారాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. 42 లక్షల మందికి రూ.31 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తామనీ, రూ.17వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని అన్నారు. 100 రోజుల్లో చేస్తామన్న కాంగ్రెస్ హామీలు ఎక్కడ అమలవుతున్నాయని ప్రశ్నించారు.రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు, వరి పంటకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇచ్చారో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉన్న వడ్లను ప్రభుత్వం కొనకపోవడంతో రైతులు తక్కువ రేటుకు దళారులకు అమ్ముకునే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని విమర్శించారు. రాష్ట్రంలో మద్దతు ధరకు వడ్లు కొనకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.1,900కే వడ్లు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మీద ఉన్న వరి కుప్పల కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలకు సాక్ష్యమని వ్యాఖ్యానించారు. "రేవంత్‌రెడ్డి సర్కార్11 నెలల్లో ఒక్క ఇల్లూ కట్టక పోగా, కూలుస్తోంది. 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రచారం చేసుకుంటున్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏ ఇవ్వలేదు.

## గ్రూప్-3 పరీక్షలకు హాల్ టికెట్లు విడుదల

(మొదటి తరువాయి)

పరీక్ష నిర్వహిస్తారు. 18న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 పరీక్ష ఉండనుంది. ఈ పోస్టులకు 5.36 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం జరిగే పరీక్షలకు 9.30 తర్వాత, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2.30 అనంతరం పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని ఇటీవల టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్ కాపీని భద్రంగా పెట్టుకోవాలనీ, తొలి రోజు పేపర్-1 పరీక్షకు హాజరైన హాల్‌టికెట్‌ను మిగతా పరీక్షలకు ఉపయోగించాలని పేర్కొంది. ప్రశ్నపత్రాలు, హాల్‌టికెట్లను నియామక ప్రక్రియ ముగిసేవరకు భద్రంగా పెట్టుకోవాలని సూచించింది.

# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

(మొదటి తరువాయి)

నాయకులు, కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. చిత్తార్పూర్ సీ,డీ బ్లాక్ రాజరప్ప బహిరంగ సభలో పాల్గొన్న సందర్భంగా జార?ండ్ ప్రజల పోరాట స్ఫూర్తిని కొనియాడారు. జార?ండ్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ఏఐసీసీ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు . మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేసిన జోడో యాత్రతో దేశంలో ప్రజాస్వామిక శక్తులను ఏకం చేశారని గుర్తుచేశారు. ఆ సందర్భంగా రాహుల్ గాంధీ రెండు సందేశాలు ఈ దేశానికి ఇచ్చారని వివరించారు. విద్వేషాలను రగిలించే వారి చేతిలో ఈ దేశాన్ని పెట్టేందుకు మేము సిద్ధంగా లేము, విశాల భారతదేశంలో ప్రేమ అనే దుకాణం తెరిచి అన్ని జాతులు, మతాలకు సమాన అవకాశాలు ఇస్తామని సందేశం ఇచ్చారని తెలిపారు. అదే సందర్భంలో ఈ దేశంలోని వనరులు, సంపద, ప్రభుత్వ రంగ సంస్థలు ఈ దేశ ప్రజలకే చెందాలి తప్ప కొద్ది మంది క్రోనీ క్యాపిటలిస్టుల చేతిలో పెట్టేందుకు సిద్ధంగా లేమని సందేశం ఇచ్చారని తెలిపారు. అదాని, అంబానీ వంటి క్రోనీ క్యాపిటలిస్టులు ఈ దేశాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్ద పోరాటం చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే జార?ండ్ వనరులు రక్షించబడతాయని హామీ ఇచ్చారు. ఈ దేశ సంపద జనాభా నిష్పత్తికి అనుగుణంగా పంపిణీ జరగాలంటే రాజ్యాంగాన్ని రక్షించుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. అందుకు ఇండియా కూటమి అభ్యర్థుల ను గెలిపించడమే మన ముందు ఉన్న లక్ష్యం అని తెలిపారు. కొద్దిమంది పెట్టుబడిదారుల చేతుల్లో జార?ండ్ రాష్ట్రాన్ని పెట్టేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని విమర్శించారు. చైతన్యం గల కాంగ్రెస్ కార్యకర్తలు జార?ండ్ రాష్టాన్ని, ఇక్కడి వనరులను ఆ దోపిడీ దారుల నుండి కాపాడు కోవాల్సిందిగా పిలుపు నిచ్చారు. జార?ండ్ ప్రజలు డబ్బుకు లొంగి పోయే రకం కాదని వాళ్ళకి వివేచన, విచక్షణ ఉందనీ ఆ పరంపరను కాపాడాల్సిందిగా పిలుపు నిచ్చారు. బ్లాక్, గ్రామ కాంగ్రెస్, పోలింగ్ బూత్ అధ్యక్షులు సమావేశమై విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఇండియా కూటమి ఇస్తున్న హామీలు, మ్యానిఫెస్టోను ఓటర్లకు పెద్ద ఎత్తున వివరించాలనీ, విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. రాంఘర్ అభ్యర్థి మమతా దేవిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సభలో ఏఐసీసీ నాయకులు గులాం అహమద్ మీర్, ఏఐసీసీ సెక్రటరీ సిరివెళ్ల ప్రసాద్, జార?ండ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ కేశవ్ కమలేష్ మహతో, ష%ఎ%నాజ్ అన్వర్ , మైనారిటీ సెల్ అధ్యక్షులు తారీక్ అన్వర్ ,షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులతో ఎదురుకాల్పులు..



(మొదటి తరువాయి)

మరో ముగ్గురు జవాన్లకు గాయాలయ్యాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల కిశ్త్‌వాడ్ జిల్లాలో ఇద్దరు గ్రామ రక్షక భటులను (విలేజ్ డిఫెన్స్ గార్డ్స్) ఉగ్రవాదులు కిడ్నాప్ చేసి హతమార్చారు. దీంతో వారిని పట్టుకునేందుకు బలగాలు స్థానికంగా పెద్దఎత్తున గాలింపు చర్యలు చేపట్టాయి.


## సంపాదకీయం

# సనాతన ధర్మంలో మనుస్మృతి భాగమా?

సామాజిక మార్పులు, సమన్యాయం అనే కోణాల నుంచి సనాతనధర్మంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే అవి చాలావరకు హిందూ ధర్మ గ్రంథమైన మనుస్మృతిపై కేంద్రీకృతమవుతున్నాయి. హిందూ జీవన విధానంలో మనుస్మృతికి విశేష చారిత్రక ప్రాముఖ్యత ఉన్నది. సమాజంలో అంతస్తులు, కులం, కుటుంబ జీవితంలో మగ%-%ఆడ పాత్రల గురించి మనుధర్మం చెప్పిన విషయాలు నిశితంగా ప్రశ్నింపబడుతున్నాయి. వర్తమాన కాలంలో వాటి నైతిక అవసరాన్ని విమర్శకులు ఒప్పుకోవడం లేదు. మనుస్మృతిపై ఈ విమర్శ తరచుగా సనాతనధర్మంపై పరోక్ష విమర్శే అవుతోంది. మనుస్మృతిని, సనాతన ధర్మాన్ని ఒకటిగా చేసి సనాతనధర్మాన్ని తప్పుగా అన్వయిస్తున్నారు. మనుస్మృతిలో ఉన్న అసమానతలు సనాతనధర్మంలో భాగమని పొరబడుతున్నారు. సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తున్నారు. మనుస్మృతిని సనాతనధర్మంతో ఎలా ముడిపెట్టారో, మారుతున్న కాలంలో ఆ అనుసంధానాన్ని, ఈనాటి యోగ్యత, విలువ, నైతిక ప్రమాణాలను బట్టి ఎందుకు పునః పరిశీలించాలో, చాలామంది వాదనలోని పస ఏమిటో అర్థం చేసుకుందాం. సనాతన ధర్మం హిందూ ఆధ్యాత్మికతకు పునాది. శాశ్వతమైన, అందరికీ వర్తించే సూత్రాలను అది ప్రవచిస్తుంది. అవి: సత్యం, ధర్మం, అహింస, ఆత్మజ్ఞానం కోసం ప్రయత్నంపై కేంద్రీకృతమై ఉన్నాయి. వ్యక్తిగత విముక్తి (మోక్షం) మీద దృష్టిపెట్టిన సనాతనధర్మం, నీతిమంతమైన జీవనం, ప్రపంచ సామరస్యాన్ని నొక్కి చెబుతుంది. ఒక ప్రత్యేక చరిత్ర గ్రంథమైన మనుస్మృతితో పోలిస్తే, సనాతనధర్మం కాలానుగుణంగా మారే స్వభావం కలిగిన ఒక పెద్ద ఆధ్యాత్మిక వ్యవస్థ. వేద కాలంలోనే సామాజిక విభజనలపై ప్రాథమిక సూచనలు ఉన్నాయి. వర్ణ అనే పదం ఋగ్వేద కాలంలోనే ముందుకు వచ్చింది. ఋగ్వేదంలోని పురుషసూక్తం మంత్రంలో ఈ విషయం ప్రస్తావించబడింది. ఇది ప్రధానంగా వృత్తి ఆధారంగా ఉండేది కాని వంశ పారంపర్యం కాదు. వృత్తినిబట్టి కుల గుర్తింపు ఎక్కువగా ఉండేది. ఉపనిషత్తుల కాలంలో తాత్విక చింతన, సత్యాన్వేషణ పెరిగాయి. అదే కాలంలో సామాజిక విభజనలూ స్థిరపడటం ప్రారంభమైంది. రామాయణ కాలంలో మన సమాజంలో నాలుగు ప్రధాన వర్ణాలు స్థిరపడ్డాయి : బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు. బ్రాహ్మణులు విద్యాబోధన, వేదాధ్యయనం చేసేవారు. క్షత్రియులు రాజ్యపాలన, యుద్ధ విద్యలో నిష్ణాతులు. వైశ్యులు వాణిజ్యం, వ్యవసాయంతో జీవించేవారు. శూద్రులు ఇతర వర్ణాలకు సేవలు అందించేవారు. అయితే ఈ వ్యవస్థ సులభంగా మారే సౌలభ్యం ఉండేది. చోరుడు అయిన వాల్మీకి మహర్షిగా మారడం అందుకొక ఉదాహరణ. మహాభారత కాలంలో కూడా వర్ణ వ్యవస్థ కొనసాగినా, వ్యక్తి గుణగణాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. కర్ణుడు సూత పుత్రుడిగా పుట్టినా, అతని యోధ గుణాలను గుర్తించి, మహావీరుడిగా గౌరవించారు. ఆ కాలంలో జన్మకంటే కర్మకే ప్రాధాన్యత ఇచ్చిన సమాజం ఉండేది. బౌద్ధ యుగంలో బుద్ధుడు కుల వ్యవస్థను తీవ్రంగా విమర్శించాడు. ఆయన దృష్టిలో మనిషి విలువ అతని జన్మతో కాదు, కర్మతో నిర్ణయించబడాలి. బౌద్ధ సంఘంలో అన్ని కులాల వారికి ప్రవేశం కల్పించారు. ఇది సమాజంలో సమానత్వ భావనను పెంపొందించింది సుమారు క్రీ.పూ. 200 నుంచి క్రీ.శ. 200 మధ్య కాలంలో విరచితమైన మనుస్మృతి 'మనుధర్మశాస్త్రం'గా సుప్రసిద్ధమయింది. మనుస్మృతి నిర్దేశించిన కుల వ్యవస్థ కఠినమైంది. ప్రతి కులానికి నిర్దిష్ట వృత్తులు, ఆచారాల నిర్ణయాలు, జన్మాధారిత కుల నిర్ణయం, వివాహ నియమాలు, సామాజిక నియంత్రణలు, అంతర్ కుల వివాహాలపై ఆంక్షలు, సామాజిక హోదా పూర్తిగా జన్మ ఆధారితంగా మారింది. ఇది పురాతన హిందూ సమాజానికి వేర్వేరు సామాజిక వర్గాల విధులు, పాలన, మంచి నడవడిక గురించి క్రోడీకరించడానికి ప్రయత్నించింది. ఇది పురాతన హిందూ సమాజాన్ని చాలా ప్రభావితం చేసింది. ఆ కాలంలో సామాజిక క్రమాన్ని నిలబెట్టడానికి కుల వ్యవస్థ, లింగ భేదం ఎలా పనిచేసిందో చూపిస్తుంది. అయితే మనుధర్మ ఆదేశాలు ముఖ్యంగా అంతస్తులు, కులం, స్త్రీ–పురుష విషయాలలో ఈనాటి సమానత్వ విలువలతో పొసగవు. అందుకే సనాతనధర్మంలో మనుస్మృతి స్థానాన్ని పునర్%-%వ్యాఖ్యానించాలని లేదా పూర్తిగా తిరస్కరించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి మనుస్మృతిపై విమర్శలు, ముఖ్యంగా కుల కోణం నుంచి వ్యక్తమవుతున్న ఆక్షేపణలు సనాతనధర్మం పట్ల అభిప్రాయాలను ఎందుకు ప్రభావితం చేస్తున్నాయి? కాల క్రమంలో కుల వ్యవస్థ మరింత సంక్లిష్టమైంది. ప్రాంతీయ వృత్తులు, జాతి ఆధారంగా ఉపకులాలు ఏర్పడ్డాయి. కుల ఆధారిత వృత్తులు తరతరాలుగా కొనసాగాయి. అస్పృశ్యత వంటి సామాజిక దురాచారాలు బలపడ్డాయి. ప్రాచీన హిందూ సామాజిక నిర్మాణంలో మనుస్మృతి పోషించిన పాత్రను సనాతనధర్మంతో ముడిపెట్టారు. చాలా హిందూ గ్రంథాలు ఆధ్యాత్మిక, నైతిక విలువలను నొక్కి చెప్పినప్పటికీ, మనుస్మృతి చూపించిన సామాజిక ప్రభావం వల్ల హిందుత్వాన్ని కులంతో ముడిపడి ఉన్నదిగా చూస్తున్నారు. ఇదే కుల వ్యవస్థ సనాతనధర్మంలో అంతర్భాగమని భావించేందుకు దారితీస్తోంది ఆదిశంకర, రామానుజ, బసవ, వివేకానంద, అంబేడ్కర్ వంటి సంస్కర్తలు మనుస్మృతిలోని వివక్షపూరిత అంశాలను బహిరంగంగా విమర్శించారు. అంబేడ్కర్ కుల వివక్షను నిరసిస్తూ మనుస్మృతి ప్రతులను బహిరంగంగా తగలబెట్టారు. సామాజిక న్యాయం, మానవ గౌరవంపై ఆధారపడిన ధర్మం కోసం వాదించారు. సనాతనధర్మం కాలానుగుణంగా అందరి మేలుకోసం, అందరినీ కలుపుకుపోయే సమ్మిళిత విలువలతో సరిపోతుందని, మనుస్మృతి నిర్దేశించిన సామాజిక కఠినత్వాలను అధిగమించుతుందని హిందూ మత సంస్కర్తలు వాదించారు. హిందుత్వంపై అవగాహన లోపంతో నవీన విమర్శకులు చాలామంది మనుస్మృతిలో ఉన్న కుల ఆధారిత నియమాలే మొత్తం సనాతనధర్మానికి కేంద్రమని తప్పుగా భావిస్తున్నారు. వాస్తవానికి, సనాతనధర్మం వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత వంటి వైవిధ్యపూరిత బోధనలను కలిగి ఉంది. ఇవి కుల వ్యవస్థ కంటే, నైతిక సూత్రాలు, వ్యక్తిగత విధులను (స్వధర్మం) గురించి ఎక్కువగా వివరించుతాయి. హిందూ ధర్మ సంప్రదాయానికి ఒకే అధికారిక గ్రంథం లేదు. మనుస్మృతి చారిత్రకంగా సామాజిక నిర్మాణాలను ప్రభావితం చేసినప్పటికీ, భగవద్గీత, ఉపనిషత్తుల వంటి ఇతర గ్రంథాలు ఆధ్యాత్మిక సమానత్వం, వ్యక్తిగత ఎదుగుదల గురించి నొక్కి చెబుతాయి.

# మత రాజ్యాన్ని వ్యతిరేకించిన మౌలానా

మనల్ని ఈ దేశంలో ఉండనిచ్చారు. కనుక మనం ఈ దేశ రక్షణ కోసం పోరాడాలి.' ఇదొక షార్ట్ ఫిలింలోని డైలాగ్. మృత్యుశయ్య పైనున్న ఓ తండ్రి సైన్యంలో పనిచేసే తన కొడుక్కి ఇచ్చే సందేశమిది. హిందువులు భారత దేశంలో ఉండాలి. ముస్లింలు పాకిస్తాన్ వెళ్లాలన్న భావన లోంచి వచ్చిన డైలాగ్ అది. భారతదేశం కేవలం హిందువుల దేశం అన్న అవగాహన రాజ్యాంగ విరుద్ధమని ఆ షార్ట్ ఫిలిం తీసిన వారికి చెప్పినప్పుడు, అవునా ! మాకు తెలియదే అంటూ ఆశ్చర్యపోయారు. సంఘ్‌పరివార్ దుష్ప్రచారం వల్ల చాలామంది, ప్రత్యేకించి యువత ఈ తప్పుడు అవగాహనతో ఉన్నారు. పాకిస్తాన్ మాత్రమే మత ప్రాతిపదికన ఏర్పాటయిందనే విషయం వారికి తెలియదు. బ్రిటిష్ పాలకుల దుష్ట పన్నాగం వల్ల, వారి ప్రోద్బలంతో సాగిన మత విద్వేష ప్రచారం వల్ల జాతీయోద్యమ నాయకులు దేశ విభజనను ఆపలేకపోయారు. స్వాతంత్ర్యమా? దేశ విభజనా అన్న ప్రశ్న వలస పాలకుల నుండి వచ్చిపడింది. సావర్కర్ గొల్వాల్కర్, మహ్మదాలీ జిన్నాల రెండు జాతుల వాదనను కాంగ్రెస్ నాయకత్వం అంగీకరించపోయినా ఆ వాదనే దేశ విభజనకు కారణమైంది. విభజన కోసం పట్టుపట్టిన జిన్నా ఒక రాజకీయ నాయకుడు, మతం పట్ల ఆసక్తి లేనివాడు. ఆహార్యంలో, ఆలోచనల్లో ఆంగ్లేయుడు. కాగా ఆనాటి కాంగ్రెస్ ముఖ్య నాయకుల్లో ఒకరైన మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఇస్లామిక్ పండితుడు. పాకిస్తాన్ ఏర్పాటును ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మత ప్రాతిపదికపై దేశ సరిహద్దులు నిర్ణయించరాదని కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. అలా చేయడం ఖురాన్‌కు వ్యతిరేకం అన్నారు. మౌలానా నవంబర్ 11, 1888లో మక్కాలో పుట్టారు. ఆయన తండ్రి ప్రముఖ ఇస్లామిక్ పండితుడు, బెంగాల్ నుండి 1857 సిపాయి తిరుగుబాటు సందర్భంగా మక్కా వెళ్లి స్థిరపడ్డారు. మౌలానాకు బాల్యంలో ఆయనే చదువు చెప్పారు. ఆ తర్వాత వివిధ సబ్జెక్టుల్లోని పండితులు చదువు చెప్పారు. మౌలానా ఇండియాకు వచ్చి స్వాతంత్ర్య పోరాటంలో చేరారు. అరబ్బీతో పాటు ఇంగ్లీషు, పారసీ, ఉర్దూ, బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం గడించాడు. కలకత్తా నుండి ఉర్దూలో 'అల్ హిలాల్' వార పత్రిక నడిపారు. అది స్వాతంత్ర్య పోరాటానికి మద్దతునిస్తూ, హిందూ ముస్లిం ఐక్యతను ప్రబోధించేది. బ్రిటిష్ పాలకులు ఆయన పత్రికను మూయించారు. స్వాతంత్రం తర్వాత నెహ్రూ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా ఉంటూ యుజిసి, ఐఐటి, ఐసిఎస్ఆర్ వంటి ఎన్నో గొప్ప సంస్థలను విశ్వవిద్యాలయాలను నెలకొల్పి దేశ నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించారు. ఆధునిక విద్యావ్యాప్తికి కృషి చేశారు. పలుపుస్తకాలు రాశారు. 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న బిరుదు ప్రకటించింది. మౌలానా అంటే పండితుడు కాగా,




ఆజాద్ (స్వాతంత్ర్యం) ఆయన కలం పేర్లు.

యునైటెడ్ ప్రావిన్స్ నుండి రాజ్యాంగ సభకు ఎన్నికైన మౌలానా .రౌండ్ టేబుల్ సమావేశంలోనూ, బ్రిటిష్ పాలకులతో పలుదశల్లో జరిగిన చర్చల్లోనూ పాకిస్తాన్ ఏర్పాటును గట్టిగా వ్యతిరేకించారు. పాకిస్తాన్ ఏర్పడటానికి ముందు 1946 లో లాహోర్ నుండి వెలువడే ఉర్దూ పత్రిక 'చట్టాన్' కు ఇంటర్వ్యూ ఇస్తూ పాకిస్తాన్ ఏర్పడితే అది ఎంతటి దుస్థితిలోకి దిగజారుతుందో చెప్పారు. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకొంటే ఆయన చెప్పిందే నిజమైంది. "పాకిస్తాన్ ఏర్పడినా దాని తూర్పు భాగం (ప్రస్తుతం బంగ్లాదేశ్) దాని వెంట ఉండదు. అసమర్థ పాకిస్తాన్ పాలకులు దేశాన్ని సైనిక నియంతత్వం వైపు తీసుకెళ్తారు. పాకిస్తాన్ ఏర్పాటుతో ముస్లింలకు గాని, ఇస్లాంకు గానీ ఏ ప్రయోజనమూ ఉండదు. పాకిస్తాన్ డిమాండ్ రాజకీయపరమైందే తప్ప మతపరమైంది కాదు. మతం ఆధారంగా దేశాల సరిహద్దులు నిర్ణయించేట్లయితే ఇస్లాం ఇండియాలోకి ప్రవేశించేదే కాదు." అని మౌలానా చెప్పారు. మతం నమ్మకంపై తప్ప వంశపారంపర్యంగా రాకూడదని ఆయన అభిప్రాయం "యూదులు, పార్సీలు, హిందువుల తరహాలో భారతీయ ముస్లింలు కూడా ఇస్లాంను వారసత్వంతో సక్రమించేదిగా మార్చారు. పాకిస్తాన్ ఏర్పడితే అది మత స్వభావం గల ఘర్షణలను నిరంతరం ఎదుర్కొంటుంది. ఈరోజు చాలా మంది ఉలేమాలు జిన్నా వెంట ఉన్నారు. అన్ని యుగాల్లో, అన్ని కాలాల్లో ఉలేమాలు ఇస్లాంకు తలవంపులే తెచ్చిపెట్టారు." అని విమర్శించేవారు. "పాకిస్తాన్ ఏర్పాటు ముస్లింలకు మంచి చేసేదైతే%ో%.. నేను కూడా పాకిస్తాన్ ఏర్పాటును సమర్థించే వాణ్ణి. నేను పాకిస్తాన్ డిమాండ్ వెనుక ఉన్న ప్రమాదాన్ని స్పష్టంగా చూస్తున్నాను. ఆ దుష్ట సంకల్పం పాకిస్తాన్నే కాదు, భారతదేశానికీ నష్టం చేస్తుంది. దేశంలోని ముస్లింలంతా పాకిస్తాన్ వెళ్తే అక్కడ చోటే ఉండదు. పశ్చిమ పాకిస్తాన్‌లో హిందువులు ఉండలేరు. వారిని బయటికి నెట్టేస్తారు. లేదా వారే బయటికొస్తారు. దాని దుష్ఫలితాలు ఇండియాలో కన్పిస్తాయి." ఆయన చెప్పారు. దేశ విభజన తర్వాత ఇండియాలో ఉండే ముస్లింలు ఇబ్బందుల పాలవుతారని మౌలానా అభిప్రాయ పడ్డారంటే అందుకు ఒక సెక్షన్ కాంగ్రెస్ నాయకులపై ఆయనకు నమ్మకం లేకపోవడమే కారణమని భావించవచ్చు. కాంగ్రెస్ నాయకత్వం అవకాశ వాదంతో, మత శక్తులతో పలు సందర్భాల్లో రాజీపడింది. మత సామరస్యం మీద పైపై మాటలు తప్ప నిర్దిష్ట వైఖరి కాంగ్రెస్ దగ్గర లేకుండా పోయింది. బిజెపి బలపడగానే కాంగ్రెస్ చాటున ఉన్న మతతత్వ వాదులు బిజెపిలోకి జంప్ చేశారు. విడ్డూరమేమిటంటే.. వరుసకు మౌలానా మునిమనవరాలైన రాజ్యసభ మాజీ ఉపాధ్యక్షురాలు నజ్మా హెప్తుల్లా, కాంగ్రెస్ మాజీ ఎంపి ఎంజె అక్బర్, మరో నాయకుడు ఆరిఫ్ మహ్మద్ ఖాన్ పదవుల కోసం బిజెపిలో చేరారు. 'చట్టాన్' ఇంటర్వ్యూను వెతికి పట్టుకొని నేటి తరం ముందుంచిన ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఇప్పుడు గవర్నర్‌గా ఉంటూ బిజెపికి పనిముట్టుగా మారి కేరళ ప్రభుత్వానికి పదే పదే మోకాలడ్డుతున్నారు. వివిధ సందర్భాల్లో ఎస్‌పి, బిఎస్‌పి, జెడియు, జెడిఎస్, అకాలీదళ్, వైసిపి, తెలుగుదేశం, జనసేన, ఏఐడిఎంకె వంటి పార్టీలు కూడా అవకాశవాదంతో బిజెపి కొట్టం కింద చేరిన సందర్భాలున్నాయి. ఇస్లాం విదేశీ మతమని, ముస్లింలు దేశం వదలి వెళ్లాలని లేదా రెండవ తరగతి పౌరులుగా జీవించాలని సంఘ్ పరివార్ చెబుతోంది. భారత రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వివిధ రాజకీయ పార్టీల వైఫల్యం ఇందుకు కారణమని చెప్పక తప్పదు. ముస్లింల్లో అభ్యుదయ శాస్త్రీయ దక్పథాన్ని తీసుకెళ్లే ప్రయత్నం జరగపోవడం కూడా ఒక పెద్ద లోపం. బ్రిటిష్ పాలకులు కాంగ్రెస్ నాయకులను దీర్ఘకాలం జైళ్లలో ఉంచారు. దానివల్ల ముస్లింలకు జిన్నా తిరుగులేని నాయకుడు అయ్యారు. ముస్లిం లీగ్‌తో పాటు హిందూ మహాసభపై బ్రిటిష్ పాలకులు నిర్బంధం అమలు చేయలేదు. రెండు సంస్థలు స్వాతంత్ర్యోద్యమం నుండి దూరంగా ఉండి పోయాయి. తన పార్టీలోని సాంప్రదాయవాదుల ప్రమాదాన్ని కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసింది. మతశక్తులకు మద్దతు ఇచ్చేవారు కాంగ్రెస్‌లో ప్రముఖ స్థానాల్లోనే ఉన్నారు. 1931లో ఉరిశిక్షకు గురైన స్వాతంత్ర్య వీరుడు భగత్‌సింగ్ మతశక్తుల పట్ల స్పష్టమైన హెచ్చరిక చేశారు. కాంగ్రెస్‌కు మాత్రం మహాత్మా గాంధీ హత్య తర్వాతే కొంత కనువిప్పు కలిగింది. సమాజాన్ని మతతత్వం విషతుల్యం చేసిన నేపథ్యంలో ఒక పిచ్చోడు చేసిన చర్యగా గాంధీజీ హత్యను నెహ్రూ పేర్కొన్నారు. అదే పటేల్ కూడా చెప్పారు. ప్రతి సందర్భంలోనూ పాకిస్తాన్ ఏర్పాటును గట్టిగా వ్యతిరేకించిన మౌలానా మాతృదేశంలోనే ఉందామనుకున్న ముస్లింలకు స్ఫూర్తిదాత అయ్యారు. ముస్లింలను రాజకీయ పార్టీలు ఓటర్లుగా కాదు దేశ పౌరులుగా చూడాలి.

# యుద్ధం రాస్తున్న డైరీ

నేను డైరీ ఎందుకు రాద్దామనుకుంటున్నాననే విషయానికి వస్తా. నాకు స్నేహితులు లేరు. నన్ను మరింత స్పష్టంగా చెప్పనివ్వు. పదమూడేళ్ల బాలిక ఈ ప్రపంచంలో పూర్తిగా ఒంటరితనం అనుభవిస్తోందంటే ఎవరూ నమ్మరు ' అంటూ 1942 జూన్ 12న మొదలు పెట్టి, 1944 ఆగస్టు 1 వరకు 26 నెలల పాటు తనను అనాథను చేసిన యుద్ధం మిగిల్చిన ఒంటరితనాన్ని ఒక డైరీలో రాస్తుంది ఓ అనాథ. డచ్ భాషలో రాసిన ఈ డైరీ 1947లో 'ద డైరీ ఆఫ్ ఎ యంగ్ గర్ల్' పేరుతో ప్రచురితమైంది. ఇలాంటి అనాథలు రాయడానికి అవకాశంలేని విషాదగాథలు కన్నీళ్లు మిగిల్చిన జీవితాలు దిక్కుతోచని బతుకులు అనేకం. యుద్ధం, కరువు, వలసలు, సామాజిక హింస, పేదరికం, ప్రకృతి వైపరీత్యాలు, అంటువ్యాధులు వంటివి పిల్లలు అనాథలుగా మారడానికి కారణమౌతాయి. ప్రపంచవ్యాప్తంగా 18ఏళ్ల లోపు పిల్లలు 15.3 కోట్లమంది అనాథలుగా మారుతున్నారని యునిసెఫ్ వెల్లడించింది. 'ప్రపంచంలో ఎంతోమంది ఒక్క పూట తిండి కోసం ఎదురుచూస్తున్నారు. అదే సమయంలో మరెంతోమంది కన్నప్రేమను కోల్పోయి తల్లడిల్లుతున్నారు' అంటారు మదర్ థెరిసా. రెండు ప్రపంచ యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులను అనాథలుగా మిగిల్చాయి. ఇది చరిత్ర రాసిన డైరీ. తాజాగా రష్యా– ఉక్రెయిన్ యుద్ధం మొదలై దాదాపు రెండేళ్లకుపైగా అయింది. గాజాపై ఇజ్రాయెల్ నరమేధం మొదలై ఏడాది దాటిపోయింది. ఈ దేశాల నుంచి లక్షలాది మంది వలసపోయారు. లక్షలాది జీవితాలు అతలాకుతలం అయ్యాయి. గాజాపై ఇజ్రాయెల్ దాడిలో చనిపోయినవారు కాకుండా%ో% దాదాపు 19వేలకు పైగా చిన్నారులు అనాథలయ్యారని




ఐరాస పిల్లల సంస్థ (యునిసెఫ్) నివేదించింది. ప్రపంచమంతా యుద్ధం గురించి, ఆర్థిక సంక్షోభం గురించే మాట్లాడుతోంది కానీ, యుద్ధం మిగిల్చిన చిన్నారుల గురించి, వారికి యుద్ధం చేసిన గాయాల గురించి%ో% అనాథలుగా మారిన వైనం గురించి దృష్టి సారించాల్సిన సమయం ఇది. వారి భవిష్యత్ ఏమిటో అర్థంకాని దుస్థితిలో వారున్నారు. అలాగే, కరువు, వరదలు, విపత్తులు మిగిల్చిన అనాథలు మరికొందరు. అనాథలుగా మిగిలిన వారు అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వుంటుంది. సరైన సంరక్షణ, పేదరికం, అనారోగ్యం, చదువు లేకపోవడం, దోపిడీకి గురవడం%ో% వీరిని వేధించే ప్రధాన సమస్యలు. వీరెవరూ పుట్టుకతో అనాథలు కాదు. ఆధిపత్యం కోసం, మతవ్యాప్తి కోసం.. జాతి, భాష, ప్రాంతం వంటి వివక్షతలతో చెలరేగుతున్న యుద్ధాలు మిగిల్చిన అనాథలు వీరు. బంధువుల మధ్య పెరుగుతున్నవారు కొందరైతే%ో% ఏ తోడూ లేకుండా అనాథలుగా గడుపుతున్నవారు మరికొందరు. ఏ కొద్దిమందో తప్ప ఎక్కువమంది జీవితాలు దారితప్పి ఆగమైపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 100కోట్ల మందికి పైగా చిన్నారుల జీవితాలు కడు దుర్భరంగా మారాయి. ప్రతి పదిమందిలో తొమ్మిది మంది పిల్లలు వేధింపులకు గురవుతున్నారని డబ్ల్యుహెచ్ఓ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఆండ్రూ జాక్సన్ వంటి ప్రపంచ నాయకులు, లియో టాల్‌స్టాయ్ వంటి రచయితలు, ఆరోన్ హెర్నాండెజ్ వంటి క్రీడాకారులు, మార్లిన్ మన్రో వంటి సెలబ్రిటీలు కూడా అనాథలుగానే తమ జీవితాలను ప్రారంభించి ఉన్నత శిఖరాలను అధిరోహించారు. సంకల్పం వుంటే.. సాధించలేనిది లేదు. అనాథ పిల్లలు కూడా సమాజంలో అంతర్భాగమే. వారిని సంఘవిద్రోహ శక్తులుగా మారకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా దారి చూపాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. అనాథ పిల్లల చదువు, సంరక్షణ బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలి. 'చిట్టితల్లుల బెదురు కళ్ళలో/ చెదిరిపోతున్న నిదుర కలలు/ ప్రపంచ శాంతి కాముకులకు/ కునుకు పట్టని రాత్రుల్ని/ బహూకరిస్తున్నాయి' అంటారొక కవి. అనాథలవుతున్న పిల్లల దుస్థితిని ఈ ప్రపంచానికి తెలియజెప్పడం కోసం, తల్లిదండ్రులు లేని పిల్లలకు అవగాహన కల్పించడం కోసం, వారి హక్కులను ప్రోత్సహించడం కోసం ప్రత్యేకంగా ఒక రోజును ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం నవంబర్ రెండో సోమవారం 'ప్రపంచ అనాథల దినోత్సం' నిర్వహిస్తారు. 'కూలిన ప్రతి కష్టం దగ్గర/ నిశ్శబ్దంగా కూర్చుని చూస్తాను/ మొలకలాంటిదేదైనా/ కవితని ఎత్తుకుని పైకి లేస్తుందని' అంటారు కవయిత్రి మెర్సీ మార్గరెట్. చిన్నారుల జీవితాలకు భరోసానివ్వాలి. పిల్లలులేని తల్లిదండ్రులు అనాథ బిడ్డలను దత్తత తీసుకునే సత్‌సాంప్రదాయం పరిఢవిల్లాలి. అన్నిటికీ మించి అనాథల శ్రేయస్సు కోసం సమగ్ర చట్టం తేవాలి

# ప్రైవేట్ స్కూళ్ళను రద్దు చేయటమే పరిష్కారం!



ప్రజా స్వేచ్ఛ

నాణ్యమైన విద్య అందాలంటే దేశంలో ప్రైవేట్ పాఠశాలలను పూర్తిగా రద్దు చేయడం ఒక్కటే పరిష్కార మార్గంగా కనపడుతుంది. అప్పుడు ముఖ్యమంత్రుల పిల్లలు, మనుమలూ మనుమరాళ్ళు, అధికారుల పిల్లలు, ధనవంతుల పిల్లలు, పేద వారి పిల్లలు అందరినీ ప్రభుత్వ బడిలో మాత్రమే చదివించాల్సి వుంటుంది. దాంతో బడుల పని విధానం, సౌకర్యాలు, విద్య నాణ్యత అన్నీ మెరుగవుతాయి. మండలానికి ఆరు నుండి పది పాఠశాలలు పెట్టి మిగతా చిన్న గ్రామాలకు రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా పాఠశాలల సంఖ్య తక్కువై, సౌకర్యాలు మెరుగై విద్యాప్రమాణాలను పెంపొందుతాయి. భారత రాజ్యాంగంలో పేర్కొన్నట్టు ప్రభుత్వమే అందరికీ నాణ్యమైన విద్యను అందించాలి. ఏ దేశంలో అయినా పేదరికం పోయిందంటే, బాగా అభివృద్ధి జరిగిందంటే దానికి పునాది పాఠశాల విద్య, కాలేజి విద్య, విశ్వవిద్యాలయ విద్య అనేది చారిత్రక సత్యం. కానీ మన దేశంలో ప్రభుత్వ పెద్దలు, రాజకీయ నాయకులు, కాంట్రాక్టులకిచ్చే ప్రాజెక్టు పనుల మీద ఉన్నంత శ్రద్ధ పిల్లలకు నాణ్యత కల్గిన చదువు చెప్పించడం మీద పెట్టలేకపోతున్నారు. సివిల్ ఇంజనీరింగ్ ప్రాజెక్టులు, రియల్ ఎస్టేట్ లావాదేవీలు ఎన్నికలకు అవసరమైన డబ్బు సమకూరుస్తాయి. సర్కారు బడుల మీద పెట్టే పెట్టుబడులు డబ్బులు రాల్చవు కదా! అందుకే రాజకీయ నాయకులకు విద్య మీద సమయం వెచ్చించడం శుద్ధ దండగ అనిపిస్తుంది. అయితే, రాజకీయ చిత్తశుద్ధి ఉంటే అందరికీ నాణ్యమైన విద్య అందించడం మనకు అసాధ్యమేమీ కాదు. ఎలానో చూద్దాం. నేను కలెక్టర్‌గా పని చేసిన ఒక జిల్లాలో ప్రైవేట్ విద్య, ప్రభుత్వ విద్య ఎలా ఉందో విశ్లేషించి చెబుతాను. జిల్లాలో వున్న ఒక ప్రైవేట్ బడిలో ప్రతి 38 మంది విద్యార్థులకు ఒక టీచరు వుంటే, ఆ జిల్లాలో ప్రభుత్వ బడులలో ప్రతి 17 మంది విద్యార్థులకు ఒక టీచర్ వున్నారు. ప్రైవేట్ యాజమాన్యం ప్రతీ విద్యార్థి మీద సగటున ప్రతి సంవత్సరం రూ.6,200 ఖర్చు పెట్టి (ప్రైవేట్ యాజమాన్యం తల్లిదండ్రుల నుండి ఎంత మొత్తం రాబడుతున్నది అనేది వేరే విషయం) 86 శాతం విద్యార్థులకు నాణ్యతలో 'ఏ' గ్రేడ్‌లో తీర్చి దిద్దగలిగితే, మన సర్కారు బడులలో ప్రభుత్వం సగటున విద్యార్థికి ప్రతీ సంవత్సరం రూ.35,000- ఖర్చు పెట్టినా 67శాతం విద్యార్థులు 'సీ' గ్రేడు కంటే దాటలేకపోతున్నారు. ప్రైవేట్ యాజమాన్యం ఒక టీచరుకు నెలకు రూ.5,000 -నుండి రూ.20,000 వరకు (సబ్జెక్టును బట్టి) చెల్లిస్తుంటే ప్రభుత్వం నెలకు ఒక టీచరుకు రూ.35000 నుండి రూ.1,20,000వరకు చెల్లిస్తుంది. మరి, లోపం ఎక్కడ వుంది? ప్రభుత్వ పరిపాలనలోనే అని చెప్పక తప్పదు. ఇదే జిల్లాలలో (వెనకబడిన జిల్లా) ఒక మండలంలో పరిస్థితి విశ్లేషిస్తే నాలుగు పెద్ద గ్రామాలలో వున్న ప్రైవేట్ బడులలో 4500 మంది విద్యార్థులు చదువుతూ ఉంటే అదే మండలంలో 36 గ్రామాలలో వున్న ప్రభుత్వ బడులలో 1400 మంది చదువుతున్నారు. ఆ మండలంలో పేద, మధ్య తరగతి తల్లిదండ్రులు అప్పులు చేసి సంవత్సరానికి ఒక్కొక్క విద్యార్థికి రూ.15,000 నుండి రూ. 30,000 వరకు ఫీజులు కడుతున్నారు. మిగతా మధ్యతరగతి కుటుంబాలు, ఒక మోతాదులో వున్న పెద్ద రైతులు వారి కుటుంబాలను పెద్ద పట్టణాలలో పెట్టి, పిల్లలను ప్రైవేట్ కాన్వెంట్ స్కూళ్లలో చదివించుకుంటున్నారు. 'ప్రభుత్వ బడులలో చదివించాలంటే నామోషీగా అనిపిస్తుంది' అని ఒక గ్రామంలో తల్లిదండ్రులు నాతో అన్నారు. పక్క ఇంటి వాళ్ల పిల్లలు టిప్ టాప్‌గా తయారై టై, బూట్లు వేసుకొని మండల కేంద్రంలోని ప్రైవేట్ బడికి వ్యాన్‌లో పోతుంటే మా పిల్లలను దీనావస్థలోవున్న ఊళ్లోని ప్రభుత్వ బడికి ఎలా పంపించాలని వారు వాపోయారు. ఇటీవలి కాలంలో వాట్సాప్‌లో ఒక 'బొమ్మ' విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. ప్రైవేట్ బడి భవనం బ్రహ్మాండంగా వుంటుంది కాని ప్రైవేట్ టీచరు ఒక పెంకుటింటిలో నివసిస్తుంటారు. అదే ప్రభుత్వ బడి విషయానికి వస్తే ప్రభుత్వ బడి భవనం అధ్వాన్న స్థితిలో వుంటుంది. కాని ప్రభుత్వ టీచరు ఇల్లు జిల్లా ముఖ్య పట్టణంలో బ్రహ్మాండంగా వుంటుంది. పరిస్థితిని అర్థం చేసుకోవడానికి చాలా చక్కని ఉదాహరణ అది. మరో సంఘటన%-% నేను 16 సంవత్సరాల క్రితం చైనాకు వెళ్ళినప్పుడు గ్రామాలలో నాకు కనిపించిన దృశ్యాన్ని ఇక్కడ ప్రస్తావించుకోవాలి. అక్కడ గ్రామంలో ఆధునికమైన భవనంలో ప్రభుత్వ బడులు, ప్రభుత్వం కట్టించిన భవనాలలో టీచర్లు నివాసం వుంటారు. అక్కడి ప్రభుత్వం 1950లలో ప్రాథమిక విద్య మీద పెట్టిన పెట్టుబడి, శ్రద్ధ వల్లనే ఈ రోజు చైనా ప్రపంచంలోనే ఒక అగ్రగామి దేశంగా భాసిల్లుతోంది. 'మీరు ప్రభుత్వ బడులకు మీ పిల్లలను ఎందుకు పంపించరు?' అని నేను చాలా గ్రామాలలో తల్లిదండ్రులను అడిగితే వారు నాకు ఈ విషయాలను చెబుతుండేవారు: ఇంగ్లీషు మీడియం లేదుబీ మరుగు దొడ్లు, శుభ్రమైన తాగు నీరు, తరగతి గదిలో ఫర్నీచర్ వంటి కనీస సౌకర్యాలు ఉండవుబీ బోధనలో నాణ్యత వుండదు అన్నారు. అంతేకాదు, ఎల్‌కేజీ, యూకేజీలు లేకపోవడాన్నీ వారు ఎత్తి చూపారు. ఒక ప్రైవేట్ బడి యజమాని ఎవరు అంటే కృష్ణా రెడ్డి అనో, శ్రీనివాస్ రావు అనో (ఉదాహరణకు) ఒక పేరు చెబుతారు. అదే మీ వూరిలో వున్న సర్కార్ బడి యజమాని ఎవరు అంటే ప్రభుత్వం అని చెబుతారు. ఇక్కడ సమస్యల్లా ఏమిటయ్యా అంటే? అదే కృష్ణా రెడ్డి, శ్రీనివాస్ రావు బడులలో విద్యా నాణ్యతకు సంబంధించి, బడిలోని సౌకర్యాలకు సంబంధించి తీసుకునే చర్యలు మనకు ప్రభుత్వ బడులలో కానరావు. అక్కడ ఉపాధ్యాయులు స్కూలు యజమానులకు జవాబుదారీగా వుంటారు. మరి ప్రభుత్వ బడుల ఉపాధ్యాయులు ఎవరికి జవాబుదారీగా వుంటారు అనేదే పెద్ద ప్రశ్న. కొంత మంది అనొచ్చు వారు ప్రభుత్వానికి జవాబుదారీతనం వహించాలి అని, కానీ ఇక్కడ రెండు ప్రశ్నలు ఉద్భవిస్తాయి. ఒకటి, విద్యకు సంబంధించినంత వరకు ప్రభుత్వం కనపడని ఒక విచిత్ర వ్యవస్థ. రెండు, ప్రభుత్వానికి ఉపాధ్యాయులు భయపడుతున్నారా? లేక, ఉపాధ్యాయులకు ప్రభుత్వాలు భయపడుతున్నాయా? అన్నది. దీనికి పరిష్కార మార్గంగా తల్లిదండ్రులను సమీకరించి కమిటీగా ఏర్పరచి ఆ కమిటీలను పటిష్ఠ పరిచి వారికి బడి పరిపాలనలో భాగస్వామ్యం కల్పించి ప్రతి తల్లి/తండ్రి ప్రతి విద్యార్థికి సంవత్సరానికి వెయ్యి రూపాయలు (రెండు విడతలలో) స్కూల్ కార్పస్ ఫండ్ కింద కట్టించగల్గితే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులను ప్రశ్నించే అధికారం వస్తుంది. విద్య నాణ్యతను సమీక్ష చేసుకునే సామర్థ్యం సహజంగా వస్తుంది. ప్రజల భాగస్వామ్యం లేకపోతే ప్రభుత్వం ఎంత డబ్బు ఖర్చు పెట్టినా ప్రభుత్వ బడులు బాగుపడవు. ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రతీ రూపాయి తల్లిదండ్రుల కమిటీ ద్వారానే ఖర్చు పెట్టించగలిగితే పనుల నాణ్యత, వేగం పెరుగుతుంది. పాత తరంలో ప్రైవేట్ బడులు లేని కాలంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ బడులలో నాణ్యత, ఉపాధ్యాయులలో దృఢ సంకల్పం బాగా కనపడేవి. అప్పుడు గ్రామంలోని మోతుబరులు, అక్కడే నివసించే ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు వారి పిల్లలను ప్రభుత్వ బడులలోనే చదివించే వాళ్ళు. వారు శ్రద్ధగా బడిలో జరిగే కార్యక్రమాల నాణ్యతను పరిశీలించేవారు. ఉపాధ్యాయులు జవాబుదారీగా ఉండేవారు. ఇప్పుడు ఏ ప్రభుత్వ ఉద్యోగి (గ్రామ పంచాయితీ కార్యదర్శితో సహా) గ్రామంలో నివసించడం లేదు (అంగన్‌వాడి టీచరు తప్ప). చాలా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు కూడా నివసించడం లేదు. పెద్ద రైతులు, ప్రజా ప్రతినిధులు వారి కుటుంబాలను పట్టణాలలో పెడుతున్నారు. పేద కుటుంబాలు మాత్రమే వారి పిల్లలను ప్రభుత్వ బడులలో చదివిస్తున్నాయి. వారికి ఉపాధ్యాయులను ప్రశ్నించే సామర్థ్యం గాని, వారి పిల్లలకు సంబంధించి చదువును పరిశీలించే జ్ఞానంగాని లేవు. అమెరికాలోనూ, యూరప్ దేశాలలోనూ 'స్కూల్ డిస్ట్రిక్ట్' అనే విధానం వుంటుంది. అంటే ఆవాసంలోని పిల్లలందరూ ప్రభుత్వ బడులలో విధిగా చదివించాలి. అక్కడ రెసిడెన్షియల్ స్కూళ్లు చాలా తక్కువగా వుంటాయి. మన ఊరికి దగ్గరలోనే మంచి స్కూల్ ఉన్నట్లయితే దూరంగా వున్న గురుకుల పాఠశాలలకు (ప్రైవేట్ కార్పొరేట్, ప్రభుత్వం.. ఏదైనా కావొచ్చు) పిల్లలను పంపాల్సిన అవసరం వుండదు కదా! నాణ్యమైన విద్యకు ఖరీదైన గురుకుల పాఠశాలలు పరిష్కారమే కాదు. గురుకుల పాఠశాలలో చదివే పిల్లలు వారి బాల్య హక్కులను, తల్లిదండ్రులు పిల్లలతో గడపాల్సిన సంతోష కాలాన్ని కోల్పోతున్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో అన్ని తరగతులకు ఇంగ్లీషు మీడియంను తక్షణమే (10వ తరగతి తెలుగు మీడియం తప్ప) ప్రవేశ పెట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇక్కడ చర్చించిన విషయాలను, మన సమాజ పరిస్థితులను, రాజకీయ వ్యవస్థను, కుల వ్యవస్థను పరిశీలిస్తే నాణ్యమైన విద్య అందాలంటే దేశంలో ప్రైవేట్ పాఠశాలలను పూర్తిగా రద్దు చేయడం ఒక్కటే పరిష్కార మార్గంగా కనపడుతుంది. అప్పుడు ముఖ్యమంత్రుల పిల్లలు, మనుమలు/ మనుమరాళ్ళు మంత్రుల పిల్లలు, అధికారుల పిల్లలు, ధనవంతుల పిల్లలు, పేద వారి పిల్లలు అందరినీ ప్రభుత్వ బడిలో మాత్రమే చదివించాల్సి వుంటుంది. దాంతో బడుల పని విధానం, సౌకర్యాలు, విద్య నాణ్యత అన్నీ మెరుగవుతాయి. మండలానికి ఆరు నుండి పది పాఠశాలలుపెట్టి మిగతా చిన్న గ్రామాలకు రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా పాఠశాలల సంఖ్య తక్కువై మంచి సౌకర్యాలు, మెరుగైన సమీక్షల ద్వారా విద్య ప్రమాణాలను పెంపొందించుకోవచ్చు. అన్ని కులాల విద్యార్థులు ఒకటే బడికి పోవడం ద్వారా విద్యార్థుల మధ్య సౌభ్రాతృత్వం, సుహృద్భావం ఏర్పడుతుంది. కుల వ్యవస్థ కూడా బలహీన పడటానికి అవకాశం ఏర్పడుతుంది. నాణ్యమైన విద్య అందించే మానవ వనరులు, సాంకేతికత, ఆర్థిక వనరులు మన దగ్గర ముఖ్యంగా మన రాష్ట్రానికి పుష్కలంగా ఉన్నాయి. కావాల్సిందల్లా.. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను ప్రాథమిక హక్కుగా అందించాలి అనే నిబద్ధత ప్రభుత్వాలకు ఉండడమే! ఈ విషయంలో సర్కారు చిత్తశుద్ధి చూపితే రాష్ట్రంలో, దేశంలో పేదరికం లేకుండా చేయొచ్చు. ఒక లౌకిక సమాజాన్ని, బంగారు తెలంగాణను, బంగారు భారతాన్ని నిర్మించవచ్చు. ఆకునూరి మురళి, ఐ.ఏ.ఎస్



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## జయ భేరి కాలనీ లో కుటుంబ సర్వే ను పరిశీలించిన అదనపు కలెక్టర్



ప్రజా స్వేచ్ఛ మేడ్చల్ మల్కాజ్ గిరి. నవంబర్ 10:
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా గండి మైసమ్మ మండలంలోని జయభేరి కాలనీలో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను ఆదివారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పరిశీలించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




నూతనకల్ నవంబర్10 ప్రజా స్వేచ్ఛ
నూతనకల్ మండలంలోని 1985- 1986 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం గుండ్ల సింగారం ఐఎల్‌ఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగా పాల్గొన్న పూర్వ విద్యార్థులందరూ చిన్ననాటి జ్ఞాపకాలని గుర్తు చేసుకొని మరచి మురిసిపోయారు. ఉపాధ్యాయులు వారు చేసిన సేవా కార్యక్రమాల గురించి వివరించి ఆనంద పరవశంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో సాబాది వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు వ్యక్తి ఆనంద సంతోషాలకు అద్దం పడుతుందని అన్నారు . ఈకార్యక్రమంలో సాబాది వెంకటరెడ్డి, సీ. వి. ఎల్. ప్రసాద్, దాసరోజు ప్రభాకరాచారి, పోలోజు వెంకటాచారి, రజాక్,మహిమోద్, దామోదర్ రెడ్డి, శ్రీనివాస్, బిక్కి గురవయ్య, బత్తుల వెంకట్నర్సు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలికి ఆర్థిక సాయం అందజేసిన బాల్యమిత్రులు



పెబ్బేరు నవంబర్ 10 ప్రజా స్వేచ్ఛ
పెబ్బేరు పట్టణానికి చెందిన రాజేశ్వరి కూతురు అలేఖ్యకు వెన్నెముక ఆపరేషన్ జరగడంతో 2001- 2002 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి మిత్రులు రాజేశ్వరి కుటుంబానికి ఆధారంగా ఉండే ఆమె భర్త గత కొద్ది రోజుల క్రితం మరణించడంతో కుటుంబం పోషించడం భారంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న ఆమె పదో తరగతి స్నేహితులు వైద్య ఖర్చుల నిమిత్తం ఆదివారం స్నేహితురాలు రాజేశ్వరికి 60,వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భవిష్యత్తులో కూడా ఆమె కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని ఇచ్చే డబ్బులను పాప ఆరోగ్యానికి ఉపయోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పదవ తరగతి మిత్రులు పాల్గొన్నారు

## తిరుమలలో టీటీడీ నూతన పాలకమండలి సమావేశం



తిరుమల, నవంబర్ 10 ప్రజా స్వేచ్ఛ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నూతన పాలకమండలిని ప్రకటించింది. ఈ పాలకమండలిలో 25 మంది సభ్యులు, నలుగురు ఎక్స్ అఫిషియో సభ్యులు ఉన్నారు. టీవీ5 చానల్ అధినేత బీఆర్ నాయుడు (బొల్లినేని రాజగోపాల్ నాయుడు) చైర్మన్ గా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో, టీటీడీ నూతన పాలకమండలి నవంబరు 18న తొలిసారిగా సమావేశమవుతుంది. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో ఉదయం 10.15 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానుంది. ఈ మేరకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

# ఇదే స్ఫూర్తిని “మన చేర్యాల రెవిన్యూ డివిజన్ కోసం కొనసాగిద్దాం. ??

ప్రజా స్వేచ్ఛ

చేర్యాల రెవిన్యూ డివిజన్ జీవో వచ్చేవరకు సమగ్ర కుటుంబ సర్వే ను నిలిపి వేయాలి..జాక్ ఛైర్మన్ చక్రదారి చేర్యాల ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందించాలనే లక్ష్యంతో గత కొన్నేళ్లుగా ఈ ప్రాంత మట్టి బిడ్డలుగా.. అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తున్న సామాజిక కార్యకర్తలు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, కార్యకర్తలకు మరొకసారి ఉద్యమాభినందనలు. ??? నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ పంత ఏదైనా మనకు కావాల్సింది మన ప్రాంత అభివృద్ధి అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడం ఇప్పుడు కూడా అదేవిధంగా మన ప్రాంత అభివృద్ధి కోసం చేర్యాల ప్రాంతానికి పూర్వ వైభవాన్ని తీసుకురావాలన్న బలమైన ఆకాంక్షతో చేర్యాల, మద్దూర్, కొమురెల్లి, దూల్మిట్ట మండలాలను కలుపుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని అంశం ప్రభుత్వానికి వివిధ రూపాల్లో గత 7 సంవత్సరాలు గా ఉద్యమ రూపంలో తెలియజేశాం అని రెవెన్యూ డివిజన్ జాక్ ఛైర్మన్ చక్రదారి చెప్పారు. అందులో భాగంగానే ప్రభుత్వానికి మన అంశం తెలియాలంటే ముఖ్యంగా రెవెన్యూ పరమైన అంశం ప్రభుత్వానికి చేరాలంటే మనకు ఇదొక్కటే మార్గం. అందుకు పార్టీలకు అతీతంగా..



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

రాజకీయాలకు అతీతంగా ప్రాంత అభివృద్ధి కోసం మీరందరూ మేధావులు, విలేకరులు, ఉద్యోగులు, సామాజిక కార్యకర్తలు, కవులు, కళాకారులు అందరూ ఈ అంశంపై చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకొని ముందుకు వెళ్తే మని చక్ర దారి ఆశిస్తున్నారు, ఇది మన అవకాశం, ప్రాంత అభివృద్ధి కోసం మనకు వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని ముందుకు వెళ్తే మన లక్ష్యం నెరవేరుతుందనే బలమైన ఆకాంక్షతో ఈ ప్రతిపాదనను ప్రజల ముందు ఉంచుతున్నాను. వీలైతే ఈ అంశంపై మేధావులంతా కూర్చొని చర్చించి ఒక నిర్ణయం తీసుకోవాలని చక్ర దారి ఆశిస్తున్నారు ఇది కేవలం ప్రజల ప్రతిపాదన..అన్ని రాజకీయ పార్టీల నాయకుల సలహాలు సూచనలు, అధికార పార్టీ జాక్ నాయకులు అన్నీ కలగలిపి.. ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం తప్ప.. మరొక మార్గం లేదనే బలమైన ఉద్యమ స్ఫూర్తి తోఈ అంశాన్ని రెవెన్యూ డివిజన్ జాక్ ఛైర్మన్ చక్రదారి ప్రజల తో పంచుకున్నారు .కొద్ది రోజుల లోనే చేర్యాల ప్రాంత ప్రతిపక్ష పార్టీలు బిజెపి, బి ఆర్ ఎస్, సిపిఎం, సిఐటియు, ఫార్వర్డ్ బ్లాక్, కుల సంఘాలు, విద్యార్థి సంఘాల, వర్తక వాణిజ్య సంఘాల నాయకులు, జర్నలిస్ట్ నాయకులు, మహిళా సంఘాలు, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు అన్ని ప్రజా సంఘాల తో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు రెవెన్యూ డివిజన్ జాక్ ఛైర్మన్ చక్రదారి తెలిపారు.

## 2025 నాటికీ 87శాతం భారతీయులకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ

భారతీయ మార్కెట్లో అమ్ముతున్న పాలుదాదాపుగా కల్తీ పాలు అని తేలింది.భారతదేశం లో విక్రయించే పాలలో 68.7శాతం కల్తీ జరుగుతుంది వీటిని వాడటం వలన 2025నాటికీ 87శాతం మంది క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని చెప్పింది.ఈ కల్తీ పాలను నియంత్రించకపోతే భారతదేశం క్యాన్సర్ బారిన పడటం కాయం కేవలం సిటీ లలోనే కాదు ప్రతి పల్లెటూరు లలో ఈ కల్తీ పాల వ్యాపారం చేస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. యూరియా, పెట్రోలియమ్ ప్రోడక్ట్ లతో తయారు చేస్తున్నారు అక్రమ సంపాదన ధ్యేయం.తనిఖీ చేసిన అధికారులకు కొంత సొమ్ము ముట్ట చెప్పడంతో అధికారులు మౌనం వహిస్తున్నారు.... అధికారులె కాదు సామాన్యులు కూడా వీటిని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉంది... అసలు ఎన్ని పాలిచ్చే గేదెలు. ఆవులు ఉన్నాయి ఎన్ని పాలు ఉత్పత్తి అవుతున్నాయి ఇన్ని పాలు ఎలా వస్తున్నాయి అనేది ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది...

## కెసిఆర్ టవర్ లో పర్యటించిన తుమ్మల యుగంధర్



ప్రజా స్వేచ్ఛ ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

ఖమ్మం టేకులపల్లి కెసిఆర్ టవర్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కెసిఆర్ టవర్లో జరుగుతున్న పరిస్థితులన్నీ అడిగి తెలుసుకున్నారు. గంజాయిస్మగ్లింగ్ మత్తుపదార్థాలు అలాగే బైక్ రీడింగ్స్ అలాగే ఇంకా అనేకమైన ప్రజలకు అబిష్టమైన కార్యక్రమాలన్నిటికి త్వరలోనే చెక్ పెడతామని హామీ ఇచ్చారు. కెసిఆర్ టవర్స్ జిమ్ దగ్గర లైటింగ్ లేని కారణం అక్కడికి పాములు విష పురుగులు వస్తూ ఉంటాయి.చిన్నపిల్లలు ఆడుకునే గ్రౌండ్ కనుక పిల్లలకు కానీ పెద్దలకు గాని ఎలాంటి ఇబ్బందికరమైన సంఘటన లేకుండా మూడు నాలుగు రోజుల్లో అక్కడ లైటింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. బైక్ రైడింగ్ విషయంలో రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేసి విషయంలో కూడా త్వరలో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ టవర్స్ సొసైటీ ప్రెసిడెంట్ మహమ్మద్, గౌరవ సలహాదారులు రణం సురేష్,ట్రెజరర్ పాస్టర్ బి ఆడమ్, గాలివేణు, సమీరా, జావేద్, నాగేశ్వరరావు,తదితర నాయకులు పాల్గొన్నారు.

## టీటీడీ సభ్యులు నర్సిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎల్లయ్య



కేసముద్రం, నవంబర్ 10, ప్రజా స్వేచ్ఛ

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నన్నూరి నర్సిరెడ్డికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ నుండి టీటీడీ సభ్యులుగా నియమించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఏశాబోయిన ఎల్లయ్య వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.మహబద్ పార్లమెంట్ ఆడహక్ కమిటీ సభ్యులు,మాజీ రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య తో మర్యాదపూర్వకంగా కలిసి టీటీడీ పాలకమండలి సభ్యులుగా నియమించినందుకు ఈ సందర్భంగా చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇదే స్ఫూర్తిని “మన చేర్యాల రెవిన్యూ డివిజన్ కోసం కొనసాగిద్దాం. ??

ప్రజా స్వేచ్ఛ చేర్యాల.

చేర్యాల రెవిన్యూ డివిజన్ జీవో వచ్చేవరకు సమగ్ర కుటుంబ సర్వే బహిష్కరిద్దాం . చేర్యాల ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందించాలనే లక్ష్యంతో గత కొన్నేళ్లుగా ఈ ప్రాంత మట్టి బిడ్డలుగా.. అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తున్న సామాజిక కార్యకర్తలు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, కార్యకర్తలకు మరొకసారి ఉద్యమాభినందనలు. ??? నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ పంత ఏదైనా మనకు కావాల్సింది మన ప్రాంత అభివృద్ధి అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడం ఇప్పుడు కూడా అదేవిధంగా మన ప్రాంత అభివృద్ధి కోసం చేర్యాల ప్రాంతానికి పూర్వ వైభవాన్ని తీసుకురావాలన్న బలమైన ఆకాంక్షతో చేర్యాల, మద్దూర్, కొమురెల్లి, దూల్మిట్ట మండలాలను కలుపుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని అంశం ప్రభుత్వానికి వివిధ రూపాల్లో తెలియజేశాం. అందులో భాగంగానే ప్రభుత్వానికి మన అంశం తెలియాలంటే ముఖ్యంగా రెవెన్యూ పరమైన అంశం ప్రభుత్వానికి చేరాలంటే మనకు ఇదొక్కటే మార్గం. అందుకు పార్టీలకు అతీతంగా.. రాజకీయాలకు అతీతంగా ప్రాంత అభివృద్ధి కోసం మీరందరూ మేధావులు, విలేకరులు, ఉద్యోగులు, సామాజిక కార్యకర్తలు, కవులు, కళాకారులు అందరూ ఈ అంశంపై చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకొని ముందుకు వెళ్తారని నేను ఆశిస్తున్నాను. ఇది తప్పు ఒప్పో కానీ ప్రాంత అభివృద్ధి కోసం మనకు వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని ముందుకు వెళ్తే మన లక్ష్యం నెరవేరుతుందనే బలమైన ఆకాంక్షతో ఈ ప్రతిపాదనను మీ ముందు ఉంచుతున్నాను. వీలైతే ఈ అంశంపై నేడు ఆదివారం మేధావులంతా కూర్చొని చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాను ఇది కేవలం నా ప్రతిపాదన మాత్రమే.. మీ సలహాలు సూచనలు అన్నీ కలగలిపి.. ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం తప్ప.. మరొక మార్గం లేదనే బలమైన ఉద్యమ స్ఫూర్తి తోఈ అంశాన్ని మీతో పంచుకుంటున్నాను. ఇట్లు మీ డాక్టర్ కాటం శ్రీధర్, చేర్యాల.

## ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్

ప్రజా స్వేచ్ఛ

ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థినీ విద్యార్థుల డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంపుతో పాటు విద్యా వ్యవస్థ ప్రక్షాళన వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని నవంబర్ 14 చాచా నెహ్రూ జయంతి రోజున 15 వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం చేపట్టబోతున్నట్టు ప్రకటించారు. ఖమ్మం జిల్లా వైరా, మధిర నియోజకవర్గాల నుంచి మహాత్మా జ్యోతిబా పూలే, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ పాఠశాల, కళాశాల విద్యార్థులు డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం గారు వారితో ముఖాముఖి మాట్లాడారు. విద్యా రంగంలో చేపట్టిన సమూల మార్పులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎంగారు వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతోనే డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచామని చెబుతూ విద్యా రంగంలో నాణ్యతా ప్రమాణాలు మెరుగుపరచడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రభుత్వం 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ, 21 వేల మంది టీచర్లకు పదోన్నతులు కల్పించడం. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వచ్చే విద్యా సంవత్సరంలోగా నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం. చదువుతో పాటు నైపుణ్యత ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని, అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, రాష్ట్రంలోని ఐటీఐలను ఏటీసీలుగా మార్పు. క్రీడల పట్ల కూడా విద్యార్థులను ప్రోత్సహించాలి. ఒలింపిక్స్ క్రీడలు లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం. వ్యసనాలకు బానిసలైతే జీవితాలు నాశనమవుతాయి. మాదక ద్రవ్యాలను పూర్తిగా నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలి. ఈనాటి విద్యార్థినీ విద్యార్థులంతా భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారు, ఎంపీలు పోరిక బలరాం నాయక్ గారు, రామసహాయం రఘురాంరెడ్డి గారు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు, ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పక్కడ్బందీగా చేపట్టాలి

-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

నర్సంపేట/చెన్నారావుపేట/ నల్లబెల్లి నవంబర్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పక్కడ్బందీగా చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.
సామాజిక,ఆర్థిక, విద్య ,ఉపాధి,రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఆదివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో, నర్సంపేట మండలం ఆకుల తండా, నల్లబెల్లి మండలం రుద్రాగూడెం గ్రామాల్లో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే తీరును క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు గణకులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించారు.సర్వే లక్ష్యాలు నెరవేర్చే బాధ్యత ఎన్యుమరేటర్ల పై ఉందన్నారు. నిర్దేశించిన ఫారంలో ఇచ్చిన ప్రతి అంశాన్ని ప్రజల వద్ద నుండి సేకరించాలన్నారు

# గీత కార్మికుల ఉపాధి కై చర్యలు చేపట్టండి


**-కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ.**



చౌటుప్పల్ ప్రజా స్వేచ్ఛ
రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని వీరి ఉపాధి మెరుగుపడే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి రమణ అన్నారు. ఆదివారం రోజున చౌటుప్పల్ కంట మహేశ్వరుడి ఆలయం వద్ద జరిగిన సమావేశంలో ఉపాధ్యక్షులు బొలగాని జయ రాములు, వి వెంకట నర్సయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య ల తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తిలో ఉపాధి మెరుగు పడాలంటే ప్రధానంగా చెట్ల పెంపకానికి భూమి ఇవ్వాలని, కల్లు కు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రకృతి పానీయం స్వచ్ఛమైన కల్లు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైందని దీనిని ఆధునిక పద్ధతుల ద్వారా ప్రజలకు అందజేయాలని తద్వారా గీత కార్మికుల ఉపాధి మెరుగు పడుతుందని అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనం లో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 8 కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగిందని, బిల్డింగ్ నిర్మాణం పూర్తయిందని అందుకు సంబంధించిన మిషనరీని నిర్మాణం చేశారన్నారు.కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనము, మిషనరీ నేడు పడావు పడి ఉందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము వెంటనే జోక్యం చేసుకొని తగిన నిధులు కేటాయించి ఈ కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఐదు ఎకరాలు టాడి కార్పొరేషన్ కు సంబంధించిన భూమి ఉన్నది. విస్తారంగా తాటి ఈత చెట్లు ఉన్నాయి. దీని మిగతా పనుల కోసం తగిన బడ్జెట్ కేటాయించి టాడి కార్పొరేషన్ కు అప్పగించాలి అన్నారు. నీరా మరియు తాటి ఈత అనుబంధ ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయి. హైదరాబాదు నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ కు మరియు వివిధ ప్రాంతాలకు సమృద్ధిగా నీరా ను బాటిలింగ్ చేసి పంపిణీ చేయవచ్చు. బుట్టలు, బ్యాగులు, దండలు తదితర ఫ్యాన్సీ వస్తువులను తయారుచేసి మార్కెటింగ్ చేయవచ్చు. ఫలితంగా గీత కార్మికులకి ఉపాధి కలుగుతుందని అన్నారు.బిసి సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ తక్షణమే జోక్యం చేసుకొని పనులు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభించాల్సిందిగా కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో చౌటుప్పల్ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బత్తుల లక్ష్మయ్య, ఊడుగు శ్రీనివాస్, ఊడుగు మల్లేశం, కాసం వెంకటేశం, తూర్పునూరి వెంకటేశం, పాలకూర స్వామి, వర్గాల రవి, ముద్దాల రాములు, రాజపేట అశోక్, చౌగోని వెంకటేశం, తూర్పునూరు మల్లేష్, ఉ స్కాగుల రమేష్, బొంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట వంశరాజ్ సంక్షేమ సంఘం సొసైటీ సమావేశం విజయవంతం చేయాలి

**-సంఘం అధ్యక్షుడు శ్యామల సత్తయ్య వంశరాజ్**



రామన్నపేట ప్రజా స్వేచ్ఛ
రామన్నపేట మండలంలో కోమ్మయిగూడెం రోడ్డు రైల్వే గేట్ కాటమయ్య గుడి దగ్గర సోమవారం ఏర్పాటు చేసే సర్వసభ్య సమావేశానికి సంఘంలో, సభ్యులందరూ ఉదయం 11 గంటలకు సమయానికి హాజరుకావాలని, ఆదివారం పత్రికా ప్రకటనలో, తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ, వంశరాజ్ కులంలోని వారు రాజకీయంగా, ఆర్థికంగా, ఉద్యోగ పరంగా చాలా వెనుక పడుతున్నారు. కానీ సంచార జాతులైన, వంశరాజ్ కులస్తులకు, రామన్నపేట మండలంలో, అధికంగా ఉన్న పట్టణ కేంద్రంలో, సమావేశానికి ప్రభుత్వం ఒక భవనం కూడా వీరికి నిర్మించలేదు. మరియు రాష్ట్ర సంచార జాతుల అధ్యక్షుడు ఒంటెద్దు నరేందర్ వంశరాజ్ నాయకత్వంలో, రామన్నపేట వంశరాజ్ సంక్షేమ సంఘం సొసైటీ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వంశరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, మిగతా కులస్తుల్లాగా అవకాశాలు కల్పించాలని, శ్యామల సత్తయ్య వంశరాజ్ డిమాండ్ చేశారు.

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



రామన్నపేట ప్రజా స్వేచ్ఛ
పల్లివాడ గ్రామానికి చెందిన సల్ల గంగరాజు కుమారుడు సల్ల నవీన్ వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని గరిక వేదశ్రీ ఫంక్షన్ హాల్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. నాయకులు కన్నెబోయిన బలరాం, సాల్వేర్ అశోక్, ఎండి అమీర్, జడ సంతోష్, నాంపల్లి లింగయ్య, లవణం రాము, ఎండి అజాజ్, కళ్లెం స్వామి, బొడ్డుపల్లి రాజు,శివరాత్రి కుమార్ ,ఎండి మోసబ్, వినయ్, సాయి, మత్స్యగిరి, అజయ్, నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది.

## యలక రత్తమ్మ మృతికి నివాళులర్పించిన జర్నలిస్టులు



సూర్యాపేట ప్రజా స్వేచ్ఛ
సూర్యాపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ యలక రామిరెడ్డి తల్లిగారు, టిఆర్ఎస్ నాయకులు యలక హరీష్ రెడ్డి నాయనమ్మ యలక రత్తమ్మ గారు ఇటీవల మరణించారు. యలక రత్తమ్మ గారి దశదిన కార్యక్రమం ఆదివారం సూర్యపేట నియోజకవర్గ తిమ్మాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దశదిన కార్యక్రమానికి హాజరై యలక రత్తమ్మ గారి చిత్రపటానికి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాన్ని, ఎలక రామిరెడ్డి తోపాటు వారి సోదరులు యలక వీరారెడ్డి, యలక శ్రీనివాస్ రెడ్డి తదితరులను పరామర్శించిన జర్నలిస్టులు డాక్టర్ కృష్ణ బంటు, దేవరశెట్టి వేణుమాధవ్, పిడికిలి మల్లేష్ యాదవ్(హైదరాబాద్), గన్నోజు హరినాథ్, బీఆర్ఎస్ నాయకులు రంగినేని ఉపేందర్ రావు తదితరులు.

## సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులుగా కందుల హనుమంతు



రామన్నపేట ప్రజా స్వేచ్ఛ
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం 8.వ మండల మహాసభ శుక్రవారం రామన్నపేట మండల కేంద్రంలో, జరిగిన మహాసభల్లో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కందుల హనుమంతు మాట్లాడుతూ, అమరుల ఆశయాల స్ఫూర్తితో, ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని, ఆయన అన్నారు. ధర్మారెడ్డి పెల్లి కాలువ కు. పిడర్ ఛానల్ ఏర్పాటు చేసి కొమ్మాయిగూడెం పెద్ద చెరువు రామన్నపేట వెంకట్రామయ్య చెరువు కు పిడరు.ఛానల్ ఏర్పాటుచేసి,చెరువు కుంటలను నింపి.రైతులను మత్స్య కార్మికులకు, జీవనాధారమైన చెరువులను నింపకుండా కింది మండలాలకు నీల్లను తరలించడం సరికాదన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గుర్తెరిగి ఫీడర్ ఛానల్ ని ఏర్పాటు చేసి, ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలని, కోరారు. .అదే విధంగా అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని తలపెట్టిన వైఖరిని వెనక్కి తీసుకోవాలని, గత నెల 23న .జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణ పదివేల మందికి పైగా వ్యతిరేకించిన, తీరును దృష్టిలో పెట్టుకొని, పొల్యూషన్ డిపార్ట్మెంట్ పరంగా.ప్రభుత్వ పరంగా, ఎలాంటి. అనుమతులు ఇవ్వకూడదని, ప్రభుత్వ పరంగా అంబుజా సిమెంటు ఫ్యాక్టరీ వద్దంటూ పత్రిక ప్రకటన వచ్చేంతవరకు ఉద్యమిస్తామని, వారు కోరారు. నా ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకత్వానికి మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన యునైటెడ్ ముస్లిం మైనార్టీ రేట్స్ ఆర్గనైజేషన్

**-నల్గొండ జిల్లా అధ్యక్షుడు నజీర్**





నల్లగొండ ప్రజా స్వేచ్ఛ
నల్గొండ పట్టణంలోని స్థానిక టీఎన్ జిఓ భవనం లో ఈరోజు ఉదయం యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం పుట్టినరోజు సందర్భంగా, నేషనల్ ఎడ్యుకేషన్ డే సెమినార్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్ కె.చాంద్ పాష అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ యేకుల రాజరావు, డాక్టర్ అన్సారీ, మసియుద్దీన్, ఖాజ ముహిత్, కొండ లలిత హాజరయ్యారు, యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాంద్ పాష మాట్లాడుతూ విద్య ప్రముఖ్యత విద్య కు దూరమవుతున్న కొన్ని వర్గాలకు విద్యపై అవగాహన కల్పిస్తూ చైతన్యవంతులను చేయవలసిన అవసరం సమాజం పై ఉందన్నారు, జిల్లా అధ్యక్షుడు నజీర్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ చరిత్రను తెలుపుతూ, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, అవగాహన, కల్పించి చైతన్యవంతులను చేసే కార్యక్రమాలను ఇంకా మా సంస్థ ద్వారా చేయాడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు, మరియు ఈ కార్యక్రమం లో పాల్గొన్నటువంటి విద్యాపకులందరికీ అతిథుల చేతుల మీదుగా శాలువాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ సభ్యులు రఫీ, షేక్ సద్దాం, జహంగీర్, రియాజ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ హరీష్ కుటుంబానికి ఆర్థిక సహాయం గా 2,55,5,00/- అందించిన 2012 బ్యాచ్ కానిస్టేబుల్స్



సూర్యాపేట ప్రజా స్వేచ్ఛ
కొన్ని రోజుల క్రితం అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా, విధులు నిర్వహిస్తున్న హరీష్, స్వస్థలం, పసునూరు, తుంగతుర్తి మండలం, హార్ట్ ఎటాక్ తో మరణించడం జరిగింది. హరీష్ బ్యాచ్ మేట్స్ అయిన 2012 కానిస్టేబుల్స్ మిత్రులు అందరూ కలిసి తమ వంతు ఆర్థిక సహాయంగా హరీష్, కుటుంబానికి ఈరోజు సూర్యాపేటలో, 2,55,500/- రూపాయలు, వారికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ,ఎల్లయ్య, అభిషేక్ ,శ్రీను, అమృత్, జనార్ధన్, సతీష్, అశోక్ ,బాపనయ్య, నారాయణరెడ్డి, ప్రవీణ్ ,రషీద్, తదితరులు పాల్గొన్నారు

## జయ భేరి కాలనీ లో కుటుంబ సర్వే ను పరిశీలించిన అదనపు కలెక్టర్



మేడ్చల్ ప్రజా స్వేచ్ఛ
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా గండి మైసమ్మ మండలంలోని జయభేరి కాలనీలో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను ఆదివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పరిశీలించారు.

## హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై కారు బోల్తా:

**ఇద్దరు మృతి**



ముచ్చర్ల, ప్రజా స్వేచ్ఛ
హైదరాబాద్ నుండి కడ్తాల్ వైపు వెళ్తుండగా, కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ముచ్చర్ల గేటు సమీపంలో జరిగిన కారు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాదం జరిగిన కారు చెట్టును ఢీకొనడంతో కారు బోల్తా పడి, ఈ ఘోర ప్రమాదం జరిగింది.కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఘటనా స్థలంలోనే మరణించారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిజినెస్

# ఫస్ట్ టైం 80 వేల డాలర్ల చేరువలో బిట్ కాయిన్..!

క్రిప్టో కరెన్సీ మేజర్ బిట్ కాయిన్ తొలిసారి 80 వేల డాలర్లకు చేరువలోకి వచ్చి చేరింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికవ్వడంతో డిజిటల్ అసెట్స్‌కు మద్దతు లభిస్తుందని భావిస్తున్నారు. ఆదివారం ట్రేడింగ్‌లో బిట్ కాయిన్ అసాధారణ రీతిలో 4.3 శాతం పుంజుకుని 79,771 డాలర్లకు చేరుకున్నది. సింగపూర్ మార్కెట్లో ఆదివారం మధ్యాహ్నం 2.05 గంటల వరకూ 79 వేల డాలర్లకు



సమీపాన నిలిచింది. కార్నాడో, మీమ్ క్రౌడ్ ఫేవరెట్ డోజ్ కాయిన్ కూడా పుంజుకున్నాయి. 2024లో బిట్ కాయిన్ విలువ సుమారు 90 శాతం పెరిగింది. యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గించడంతోపాటు డెడికేటెడ్ యూఎస్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ డిమాండ్ పెరగడం బిట్ కాయిన్ విలువ వృద్ధి చెందడానికి కారణమైంది.

## 300 బిలియన్ డాలర్లు దాటిన కుబేరుడు ఎలన్ మస్క్..!



టెస్లా సీఈఓ ఎలన్ మస్క్ వ్యక్తిగత నికర సంపద 300 బిలియన్ డాలర్ల మార్కును దాటింది. గతవారం టెస్లా షేర్లు 30 శాతానికి పైగా పుంజుకోవడంతో ఎలన్ మస్క్ సంపద 304 బిలియన్ డాలర్లకు చేరుకుంది. దీంతో 300 బిలియన్ డాలర్లకు పైగా సంపద గల తొలి కుబేరుడిగా మస్క్ నిలిచారని ఫోర్బ్స్ రియల్ టైం బిలియనీర్స్ ఇండెక్స్ పేర్కొంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌కు అనుకూలంగా ప్రచారం చేయడం ఎలన్ మస్క్‌కు కలిసివచ్చింది. శుక్రవారం ఒక్కరోజే టెస్లా షేర్ 8.19 శాతం పెరిగి 321.22 బిలియన్ డాలర్లకు, ఎలన్ మస్క్ వ్యక్తిగత సంపద 4.71 శాతానికి పెరిగింది.అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌కు ఎలన్ మస్క్ గట్టి మద్దతుదారుగా నిలిచారు. పలు ఎన్నికల సభలకు హాజరయ్యారు. అంతర్జాతీయ బిలియనీర్లలో ఎలన్ మస్క్ మొదటి స్థానంలో నిలుస్తున్నారు. తర్వాతి స్థానాల్లో ఒరాకిల్ అధినేత లారీ ఎల్లిసన్ (230.7 బిలియన్ డాలర్లు), అమెజాన్ ఫౌండర్ జెఫ్ బెజోస్ (224.5 బిలియన్ డాలర్లు), మెటా సీఈఓ మార్క్ జుకర్ బర్గ్ (203.8 బిలియన్ డాలర్లు), బెర్నార్డ్ అర్నాల్ట్ అండ్ ఫ్యామిలీ (165.5 బిలియన్ డాలర్లు) నిలిచారు.

# ఈ బ్యాంకుపై రిజర్వ్ బ్యాంక్ భారీ జరిమానా. కారణం ఏంటో తెలుసా..?

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోని బ్యాంకుల నియంత్రణ, బ్యాంకుల్లో ఏవైనా అక్రమాలు జరిగినా వాటిపై చర్యలు తీసుకుంటూనే ఉంటుంది. చాలా బ్యాంకులు, ఆర్థిక సంస్థలపై రిజర్వ్ బ్యాంక్ చర్యలు తీసుకుంటున్నట్లు ఎప్పటికప్పుడు వార్తలు వస్తున్నాయి. తాజాగా మరో పెద్ద బ్యాంకుపై రిజర్వ్ బ్యాంక్ చర్యలు చేపట్టి లక్షల రూపాయల జరిమానా విధించింది.

**సౌత్ ఇండియన్ బ్యాంక్‌పై రిజర్వ్ బ్యాంక్ రూ.59.20 లక్షల జరిమానా:**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ ( RBI ) బ్యాంకుల్లో డిపాజిట్లు, కస్టమర్ సేవలపై వడ్డీ రేట్లు కొన్ని సూచనలను పాటించడంలో తప్పులు చేసినందుకు సౌత్ ఇండియన్ బ్యాంక్‌పై రూ. 59.20 లక్షల జరిమానా విధించింది. ఈ మేరకు బ్యాంకు సమాచారం ఇచ్చింది. మార్చి 31, 2023 వరకు బ్యాంక్ ఆర్థిక స్థితికి సంబంధించి, బ్యాంక్ ఆడిట్ విలువ కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక పరీక్షను నిర్వహించింది.




**సౌత్ ఇండియన్ బ్యాంక్‌కు ఆర్‌బీఐ నోటీసులు జారీ**

ఆర్బీఐ సూచనలను పాటించకపోవడం, సంబంధిత కరస్పాండెన్స్ ఆధారంగా సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్‌కి నోటీసు జారీ చేసింది. నోటీసుకు బ్యాంక్ ప్రతిస్పందనను, వ్యక్తిగత విచారణ సందర్భంగా చేసిన మౌఖిక ప్రదర్శనను పరిగణనలోకి తీసుకున్న తర్వాత RBI బ్యాంక్‌పై చేసిన ఆరోపణలు నిజమని గుర్తించి, ద్రవ్య పెనాల్టీ విధించాలని కోరింది.

**సౌత్ ఇండియన్ బ్యాంక్‌పై పెనాల్టీ ఎందుకు విధించారు?**

కొంతమంది కస్టమర్లకు SMS లేదా ఈ-మెయిల్ లేదా లేఖ ద్వారా తెలియజేయకుండా కనీస బ్యాలెన్స్/సగటు మినిమమ్ బ్యాలెన్స్ మొత్తాన్ని నిర్వహించనందుకు సౌత్ ఇండియన్ బ్యాంక్ జరిమానాలు, ఛార్జీలు విధించిందని ఆర్బీఐ తెలిపింది. దీన్ని వ్యతిరేకిస్తూ ఆర్బీఐ బ్యాంకుపై ఈ చర్య తీసుకుంది.

**ఆర్బీఐ ఏం చెప్పింది..**

చట్టబద్ధమైన, నియంత్రణ సమ్మతి లోపాలపై ఈ పెనాల్టీ ఆధారపడి ఉంటుందని ఆర్బీఐ తెలిపింది. బ్యాంక్ తన కస్టమర్లతో కుదుర్చుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం చెల్లుబాటును ప్రభావితం చేయడం దీని ఉద్దేశ్యం కాదు.

# ధోనీకి అడ్డుచెప్పం.. ఎన్ని సీజన్లు అయినా ఆడొచ్చు

ఈ నేపథ్యంలో సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ధోనీ భవితవ్యం గురించి ఆయన ఏమన్నాడంటే..? 'ధోనీకి సీఎస్కే అంటే ఎంత ఇష్టమో మాకు తెలుసు. అందుకని అతడు ఆడాలనుకున్నంత కాలం సూపర్ కింగ్స్‌కు ఆడొచ్చు. అందుకు మేము ఏమాత్రం అడ్డుచెప్పం.అతడు సీఎస్కే తరఫున ఆడాలనుకున్నంతా కాలం మేము తలుపులు తెరిచే ఉంచుతాం. ఎందుకంటే ధోనీకి ఆట పట్ల ఉన్న అంకితభావం, పట్టుదల మాకు తెలుసు. అతడు ఎల్లప్పుడూ సరైన నిర్ణయాలే తీసుకుంటాడని నేను నమ్ముతున్నా' అని విశ్వనాథన్ వెల్లడించాడు.



**జెడ్డా వేదికగా మెగా వేలం**

18వ సీజన్ కోసం సీఎస్కే ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, శివం దూబేతో పాటు పేసర్ పథిరనలను అట్టిపెట్టుకుంది. ఇక మాజీ సారథి ధోనీని రూ.4 కోట్లకు అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా రిటైన్ చేసుకుంది. ఐపీఎల్ మెగా వేలంలో ప్రతిభావంతులను కొని తమ స్క్వాడ్‌ను బలోపేతం చేసుకోవడంపై సీఎస్కే దృష్టి పెట్టింది. నవంబర్ 24, 25వ తేదీల్లో జెడ్డా వేదికగా మెగా వేలం జరుగనుంది. చెన్నై సూపర్ కింగ్స్ పర్స్‌లో రూ.55 కోట్లు ఉన్న విషయం తెలిసిందే. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18 సీజన్‌లో మహేంద్ర సింగ్ ధోనీ ఆడడం ఖాయమైంది. ఊహించినట్టుగానే చెన్నై సూపర్ కింగ్ ఫ్రాంచైజీ మహీ భాయ్‌ను అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా అట్టిపెట్టుకుంది. దాంతో, మరో సీజన్‌లో ధోనీ మెరుపులు చూసేందుకు అభిమానులు ఎదురు చూస్తున్నారు. కానీ, ధోనీ 18వ సీజన్‌తో ఐపీఎల్‌కు గుడ్ బై చెబుతాడనే వార్తలు వస్తున్నాయి.

## స్పోర్ట్స్

## చాంపియన్స్ ట్రోఫీ ఈవెంట్ రద్దు.. ఐసీసీ కీలక నిర్ణయానికి కారణమిదే..!

వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా చాంపియన్స్ ట్రోఫీ పై నెలకొన్న అనిశ్చితిలో మరో మలుపు. ఈ మెగా టోర్నీ కోసం పాకిస్థాన్‌కు వెళ్లేది లేదని బీసీసీఐ తేల్చేయగా.. హైబ్రిడ్ మోడల్ కు అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాదు టీమిండియా మ్యాచ్‌లకు దుబాయ్ వేదిక కానుందనే వార్తలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి కీలక నిర్ణయం తీసుకుంది. నవంబర్ 11వ తేదీన జరగాల్సిన చాంపియన్స్ ట్రోఫీ ఈవెంట్‌ను రద్దు చేసింది. షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది చాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్‌లోనే జరగాలి. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 19 వరకూ సాగే టోర్నీ కోసం ఆ దేశ క్రికెట్ బోర్డు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. కానీ, భద్రత కారణాల రీత్యా భారత జట్టును పాక్‌కు పంపేందుకు బీసీసీఐ ససేమిరా అంటోంది. ఈ పరిస్థితుల్లో తటస్థ వేదికపై టీమిండియా మ్యాచ్‌ల నిర్వహించడం తప్ప మరో దారి కనిపించడం లేదు. అయితే.. హైబ్రిడ్ మోడల్‌కు తాము అంగీకరించబోమని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ స్పందించాడు.వచ్చే ఏడాది తమ దేశంలోనే చాంపియన్స్ ట్రోఫీ జరుగనుందని, అందుకు అన్ని దేశాల బోర్డులు సుముఖంగా ఉన్నాయని నఖ్వీ చెప్పాడు. భారత జట్టు పాక్‌కు రావడంలేదనే వార్తల్లో నిజం లేదని, ఈ విషయమై తమకు బీసీసీఐ నుంచి ఎలాంటి సమాచారం అందలేదని పీసీబీ బాస్ మీడియాతో తెలిపాడు. అయితే.. బీసీసీఐ మాత్రం తమ జట్టును పాక్ గడ్డ మీదకు పంపే ఉద్దేశం లేదని ఐసీసీకి గట్టిగానే చెప్పింది. దాంతో, ఇరు బోర్డుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో నవంబర్ 11న నిర్వహించ తలపెట్టిన చాంపియన్స్ ట్రోఫీ ఈవెంట్‌ను ఐసీసీ రద్దు చేసింది. 'చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదు. ఆతిథ్య దేశంతో పాటు ఈ టోర్నీలో పాల్గొనే ఇతర దేశాల బోర్డులతోనూ మేము చర్చలు జరుపుతున్నాం. షెడ్యూల్‌పై స్పష్టత వచ్చాక మేము అధికారికంగా వెల్లడిస్తాం' అని ఐసీసీ ఓ ప్రకటనలో తెలిపింది. దాంతో, చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా మ్యాచ్‌ల వేదికను నిర్ణయించాకే షెడ్యూల్ విడుదల చేయడం ఖాయమనిపిస్తోంది.



# ఉత్కంఠ పోరులో దక్షిణాఫ్రికా విజయం.. 5 వికెట్లు పడగొట్టిన వరుణ్ చక్రవర్తికి నిరాశ

ఉత్కంఠభరిత మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలిచింది. లో స్కోర్లు నమోదైన రెండో టీ20లో 3 వికెట్ల తేడాతో భారత్‌పై విజయం సాధించింది. 86/7తో పీకల్లోతు కష్టాల్లో పడిన దక్షిణాఫ్రికాను కొయెట్జీ, స్టబ్స్ గెలిపించారు. ఇద్దరూ నాటౌట్‌గా నిలిచారు. 4 ఓవర్లు వేసి కేవలం 17 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టిన వరుణ్ చక్రవర్తి ప్రదర్శన వృథా అయ్యింది. భారత్ నిర్ణయించిన 125 పరుగుల లక్ష్యాన్ని సౌతాఫ్రికా 7 వికెట్లు కోల్పోయి 19 ఓవర్లలో ఛేదించింది. దీంతో నాలుగు టీ20ల సిరీస్‌లో భారత్, దక్షిణాఫ్రికా చెరొక విజయంతో 1-1గా నిలిచాయి. మూడో టీ20 నవంబర్ 13న జరుగనుంది.భారత్ ఇన్నింగ్స్:

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు చేసిన టీమిండియాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. తొలి టీ20లో సెంచరీతో అదరగొట్టిన ఓపెనర్ సంజూ శాంసన్ క్లీన్



బోల్డ్ అయ్యి, డకౌట్‌గా వెనుదిరిగాడు. కాసేపటికే మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (4) కూడా వెనుదిరిగాడు. ఆదుకుంటాడనుకున్న కెప్టెన్ సూర్యకుమార్ కూడా తక్కువ స్కోరు (4)కే పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ పీకల్లోతు కష్టాల్లో పడింది.తిలక్ వర్మ (20), అక్షర్ పటేల్ (27) కాసేపు పోరాడారు. క్రీజులో నిలదొక్కుకున్న సమయంలో నిర్లక్ష్యపు షాట్ ఆడి తిలక్ వర్మ వికెట్ సమర్పించుకున్నాడు. అక్షర్ పటేల్ రనౌట్ అయ్యాడు. చివర్లో హార్దిక్ పాండ్య (39ని) బ్యాట్ ఝుళిపించాడు. దీంతో టీమ్ ఇండియా.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 124 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో జాన్‌సెన్, కొయెట్జీ, సైమ్‌లేన్, మార్‌క్రమ్, పీటర్ తలో వికెట్ తీశారు. 25 పరుగుల లక్ష్యంతో ఛేజింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా దాటిగా బ్యాటింగ్ చేసింది. అయితే, 3 ఓవర్‌లో ర్యాన్ వికెట్ తీయడం ద్వారా అర్షదీప్ సింగ్ బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత దక్షిణాఫ్రికా క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది ర్యాన్ రికల్టన్ 13, హెండ్రిక్స్ 24 పరుగులు చేసి వెనుదిరగగా.. ఆ తర్వాత వచ్చిన మార్‌క్రమ్ (3), జాన్సెన్ (7), క్లాసెన్ (2).. వరుణ్ చక్రవర్తి దాటికి తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. డేవిడ్ మిల్లర్‌ను గోల్డెన్ డక్‌గా పెవిలియన్ పంపించాడు వరుణ్.




Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492